13-7-63

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
ఒక్కటి	7	సయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

10181

ప్రకటన

ఇందుమూలముగ సమస్త జనులకు తెలియజేయడమేమనగా, సదాశివరావు బాగోజిగారి ఇంటి నం. (13-5-801) జాల్‌నర్వాజ మ్యాకలవద్ద నున్నంబట్టి వద్దగల ఇల్లును మహాలక్ష్మీ లక్ష్మీబాయి, ఇవుజె, మెలాజిగాయి అట్టి వద్దగల ఇల్లును ఖరీదుచేసితిని కావున యీ ఇంటిపైన ఎలాటి ఆక్షేపణయున్నవారు యీ తేది మొదలుకొని వారంరోజులగడువును తెల్పగోరితిని. వారి రోజులు తరువాత ఎవరేగాని ఎలాటి ఆక్షేపణలు యున్న చెల్లవేరపు. ఇట్లు

జహాల్ ప్రసాద్ లక్ష్మీబాయి

సంపుటి 16 సంచిక 184 * హైదరాబాదు 13—7—1963 శనివారము * 14 పేజీలు 7 సయాపైసలు

హైదరాబాదు నగరంలోని గిరిజనుల సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ సంస్థలో శిక్షణపొందు అభ్యర్థులు మరియు గిరిజన సలహా సమితి సభ్యుల సమావేశంలో ఈనెల 11న శ్రీ యు.ఎన్. ఢేబర్ ప్రసంగించారు.

పంచదార, బియ్యం నిల్వల ఏర్పాటుకు కృషి

మార్కెట్ లో కొరత లేకుండా క్రమబద్ధం చేయ శ్రీ పాటిల్ పూనిక

మూడునాలుగేండ్లలోగా 5 లక్షల టన్నుల చక్కెర, 20 లక్షల టన్నుల బియ్యం నిల్వలు

బొంబాయి, జులై 12

పంచదార, ఎగుమతుల అవకాశంగా తీసుకొని వర్తకులు పంచదార ధరను పెంచి లాభపడకుండా చేయుటకు ఐదు లక్షల టన్నుల నిల్వను ఏర్పాటు చేయుటకు వచ్చే సంవత్సరం నుండి కృషిచేస్తామని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తెలిపారు.

రు. 28 కోట్లకు రక్షిత విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించేందుకు ఐదు లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేయడానికి దేశ ఆంతరంగిక అవసరాలకై 25 లక్షల టన్నుల చక్కెరను ఉంచుతే సరిపోతుందని తాము అంచనావేసి అట్టి ఏర్పాట్లు చేసినటుల శ్రీ పాటిల్ పత్రికా ప్రతినిధులతో వివరించారు. మార్కెట్‌ను క్రమబద్ధంగా ఉంచుటకు ప్రభుత్వంవద్ద తగినన్ని పంచదార నిల్వలేదని గ్రహించి వర్తకులు లాభపడినారని వివిధ పన్నులు నిర్బంధ డిపాజిటు పథకం లాంటివి ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయని గూడా వివరించారు. వచ్చే సంవత్సరం ఇట్టి పరిస్థితి ఏర్పడకుండా ఉండేందుకై ఎగుమతి చేయుటకై ఐదు లక్షల టన్నుల చక్కెరను మినహాయించి ఉత్పత్తి కాగలదని అంచనా వేస్తున్న 30 లక్షల టన్నుల పంచదారలో పెంచుకున్నర లక్షలటన్నుల రిజర్వుగా ఉంచుతామని శ్రీ పాటిల్ సూచించారు. మూడు సంవత్సరాలకాలంలో ఈ పంచదార నిల్వల్ని 5 లక్షల టన్నులకు పెంచగలము తవి.

ప్రస్తుతపు పంచదార ఇబ్బంది ఇంకొక పదివారాలపాటు మాత్రమేనని అప్పటివరకు క్రొత్త చక్కెర మార్కెటులోకి రాగలదని ఈ పదివారాలకై ఏడు లక్షల టన్నుల చక్కెర ఉన్నదని రానున్న పండుగల కాలానికై ఒక లక్ష టన్నుల చక్కెరను తాము ప్రత్యేకంగా మార్కెట్‌లోకి విడుదల చేస్తామని శ్రీ పాటిల్ తెలిపారు. యునైటెడ్ స్టేట్సునుండి దిగుమతి చేసుకునే బియ్యం నుండి ఏడాదికి అర మిలియన్ టన్నుల చొప్పున నాల్గు ఏండ్లలో రెండు మిలియన్ టన్నుల బియ్యాన్ని తాము నిలువచేయదలస్తున్నామన్నారు. మన దేశానికి ఏటా 33 టన్నుల బియ్యం కావాలి. మన దేశం కొరకై అమెరికాలో బియ్యం పంటను పెంచుమని కోరవలసివచ్చింది అని చెప్పారు వీరు. మన దేశం ఇంకొక 2 మిలియన్ టన్నుల బియ్యాన్ని అదనముగా ఉత్పత్తిచేసి స్వయం సమృద్ధతను సాధించడంలో ఏమీ ఇబ్బంది లేదన్నారు. మన దేశంలో ఎకరానికి వెయ్యి పౌండ్ల బియ్యం పండుతుంది. దీనిని 11 వందల పౌండ్లకు పెంచితే చాలు అని వివరించారు శ్రీ పాటిల్.

తెవుళ్లనివారణకు సంకరజాతి కీటకాలు

పుణే, జులై 12

కిర్లిజ్ యాపుల్ పండ్ల తోటలలో తెవుళ్లను నివారించి కాపును, 15,20, రెట్లు అధిక చేయటానికి విజ్ఞానశాస్త్రజ్ఞులు, చెట్లకు ఉపకారులైన 20 రకాల క్రిమికీటకాలను పెంచి, పొడి పొడిగావు దేవర్యత ప్రాంతాల్లో వర్షిల్లే సంకరజాతి కీటకాలను ఉత్పత్తి చేశారు. ఇవితోటలన, అడవులను తెవుళ్లబారికి గురికాకుండా కాపాడ గలుగుతాయి. (టాస్.)

ఖాదీని లాభసాటి వృత్తిగా మార్చేందుకు ఫార్ములా

హైదరాబాద్, జులై 12

ఖాదీని ఉత్పత్తి చేసేవారికి ఎనమిది గంటల పనికి కనీసం ఒక రూపాయి కూలిగిట్టేలా ఒక ఫార్ములా ను రూపొందించ ఖాదీ గ్రామ పరిశ్రమల కమీషన్ ఆలోచిస్తున్నది.

నేడు పత్రికా ప్రతినిధులకు శ్రీ ఢేబర్ ఈ అంశాన్ని తెలుపుతూ ఖాదీ లక్షలాది ప్రజలకు తీరిక కాలపు ఉద్యోగాన్ని కల్పిస్తున్నదని, ఖాదీ వడికి రోజుకు మూడు నుండి ఆరు అణాలు సంపాదిస్తున్నారని కాని ఇందులో ఉత్పత్తి వ్యయం 65 శాతంపోగా వాళ్ళకు లభించే ప్రతిఫలం అర్థరూపాయి మిగులు తున్నదన్నారు.

తేరళ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టు

స్విట్జర్లాండ్ సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, జులై 12

కేరళలో వ్యవసాయాభివృద్ధి పథకానికై తొలి సంవత్సరపు సాంకేతిక ఖర్చుకై స్విట్జర్‌లాండ్ ప్రభుత్వం రు. 17,876 లక్షలగ్రాంటు నుపయోగిస్తున్నది. ఈ ప్రాజెక్టును అమలు పరుచుటకు తీసుకున్న ఒప్పందంపై ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ఎస్. కృష్ణమూర్తి, స్విట్జర్‌లాండ్ పక్షాన భారతదేశంలోని స్విస్ రాయబారి సంతకం చేశారు.

ఖాదీ, గ్రామ పరిశ్రమలద్వారానే నిరుద్యోగసమస్యాపరిష్కారం

అఖిలభారత గ్రామ పరిశ్రమల కమీషన్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఉద్ఘాటన

హైదరాబాదు, జులై 12

ఖాదీ, గ్రామపరిశ్రమలవంటి పథకాలద్వారా, గ్రామాలలో ప్రజాహితపనులు నిర్వహించడంద్వారానే బ్రహ్మాండమైన నిరుద్యోగ సమస్యను విజయప్రదంగా పరిష్కరించవచ్చని అఖిల భారత ఖాదీగ్రామపరిశ్రమల కమీషన్ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

గాంధీభవన్‌లో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన నిర్మాణాత్మక, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో శ్రీ ఢేబర్ నేటిఉదయం ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

దేశంలో గ్రామ ప్రణాళికాంతానికి 50 లక్షలు, ద్వితీయ ప్రణాళికాంతానికి 70 లక్షలమంది నిరుద్యోగులు ఉన్నారనీ, కాని తృతీయ ప్రణాళికాంతానికి దాదాపు కోటిమంది నిరుద్యోగులు ఉండగలరని శ్రీ ఢేబర్ అంచనా వేశారు.

దేశంలోని వేలాది గ్రామాల అభివృద్ధి విషయాన్ని యువకులు ఆలోచించాలని. చెపుతూ "గ్రామాలకు వెళ్ళండి, సాంకేతిక విజ్ఞానాన్ని గ్రామాలకు తీసుకువెళ్ళండి" అను సందేశాన్ని చ్చారా నవ. ఇందుకుగాను సామాన్యప్రజల జీవనస్థితిగతులను పరిష్కరించగలదని ఢేబర్ అన్నారు.

ఖాదీఅంటే ఏమిటో ప్రజలు అవగతము చేసుకొన్నారనీ, దానివిషయం వివరించవలసిన ఆవశ్యకత లేదన్నారు

దేశానికి పారిశ్రామికీకరణ అవసరము లేదనీ తాను చెప్పనని, కానీ కేవలం పారిశ్రామికీకరణ ఒక్కటే సమస్యతీరదని దేశం ఎదుర్కొంటున్న తీవ్రసమస్యను పరిష్కరించ జాలదన్నది తన దృఢవిశ్వాసమని ఢేబర్ చెప్పారు.

ప్రస్తుత కాలంలో, పైనందిన రాజకీయాల కారణ వల్ల ఖాదీ నిత్యజీవితం నుండి క్రమేణా అదృశ్యమవుతున్నందుకు శ్రీ ఢేబర్ విచారాన్ని వ్యక్తపరచారు.

ఒకప్పుడు ఖాదీ ఉద్యమానికి అంకితమైనవారు ప్రస్తుతం దానికి దూరము అవుతున్నారని ఆయన అన్నారు. ఈ వైఖరిని అరికట్టాలన్నారు.

లఘుపరిశ్రమలే శరణ్యం

బహు విస్తృతమైన మనదేశంలో కేవలం లఘుపరిశ్రమలవల్లనే నిరుద్యోగ సమస్య పరిష్కరించబడగలదనీ ఎంతగానో ఖాదీ పరిశ్రమలను ప్రతి గ్రామంలో స్థాపించ లేమని ఢేబర్ అన్నారు.

దేశంయొక్క సంపద అతి పరిమితముగా ఉందనీ, జాతీయ ఆదాయం ఎంతప్రయత్నించినప్పటికీ 5 శాతము కన్న ఎక్కువ పెరగదు లేదనీ, దేశములో పన్నుల విధింపు శిఖరాగ్ర స్థాయికి చేరుకున్నాయనీ అన్నారు. అందుకొరకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యితర మార్గాలు అవలంబించాలని అన్నారు.

దేశములో అత్యధిక సంఖ్యాక ప్రజలకు నిరుద్యోగం కల్పిస్తున్న ప్రభుత్వరంగపు వ్యవస్థ ఖాదీ గ్రామ పరిశ్రమల కమీషన్ అని ఢేబర్ అన్నారు.

దేశం మొత్తంమీద దాదాపు 22 లక్షలమందికిపైగా ఈ కమీషన్ ఏదో ఒకవిధంగా ఉద్యోగం కల్పిస్తున్నదనీ, అటా, 60 నుండి 80 కోట్ల మేరకు "టర్నోవర్" అవుతున్నదని ఢేబర్ తెలిపారు.

గ్రామ పరిశ్రమల సందేశాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకొని వెళ్ళాలని ఆయన యువజనులకు నిర్మాణాత్మక కార్యకర్తలకు హితవు చెప్పారు. దేశములో కావలసినంత పనిఉందన్న భావాన్ని ప్రజలలో కలిగించాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు దేశ కోసం ఢేబర్ చేసిన సేవలను ఆయన ప్రస్తుతించారు.

యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గోవర్ధన్ రెడ్డి శ్రీ ఢేబరుకు స్వాగతం చెప్పారు.

శ్రీ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆయన మంత్రివర్గ సభ్యులు, ప్రముఖ కాంగ్రెస్ వాదులు, నిర్మాణాత్మక కార్యకర్తలు తదితరులు హాజరయినారు.

అతకుపూర్వం జరిగిన జిల్లా పరిషత్ అధికారులు, పంచాయతీ సమితి ప్రతినిధుల సమావేశములో శ్రీ ఢేబరు ప్రసంగిస్తూ, ఖాదీని దేశాన్ని సామాన్యప్రజానీకానికి అందజేయవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు.

ఢిల్లీలో అత్యధిక తలసరి ఆదాయం

న్యూఢిల్లీ, జులై 12

దేశంలోకెల్ల అత్యధిక తలసరి ఆదాయం ఢిల్లీలో ఉన్నట్లు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు. ఢిల్లీలో తలసరి ఆదాయము రు. 966.58 ఉండగా పశ్చిమ బెంగాల్‌లో రు. 436.69, పంజాబులో రు. 358.54, మహారాష్ట్రలో రు. 335.44, మద్రాసులో రు. 263 ఉన్నట్లు ఆయన ఢిల్లీ పాలనాశాఖ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

కోసినది వరదలు

గోదావరియా, జులై 12

ప్రస్తుత వర్షాకాలంలో రెండవ మారుగా కోసినది నిండి వరదనీరు నిండుగాని విస్తృతంగా ప్రవహిస్తున్నది. నేటి ఉదయం బరాజ్ పెట్రోవద్ద వరదనీరు 193 వేల క్యూసెక్కులు విడుదల అయినది. అదనగా ఈ నదినీరు ఆకస్మాత్తుగా 53 వేల క్యూసెక్కులు పెరిగినది.

ఉస్మానియా ఎల్.ఎల్.బి (ప్రీవియస్) ఎల్.ఎల్.ఎం. (ప్రీవియస్) ఫలితాలు

హైదరాబాద్, జులై 12

1963 ఏప్రిల్‌లో జరిగిన ఉస్మానియా ఎల్.ఎల్.ఎం. (ప్రీవియస్) ఎల్.ఎల్.బి. (ప్రీవియస్) పరీక్షల ఫలితాలు ఈదిగువ ఇవ్వబడినవి:-

ఎల్.ఎల్.ఎం. (ప్రీవియస్) పాసయినవారు:- 5 7 9 22 24 27 మరియు 31.

ఎల్.ఎల్.బి. (ప్రీవియస్ నెం. 332 అభ్యర్థి బి. బాలాస్వామి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయినారు.

ద్వితీయశ్రేణి:- 9 26 31 35 41 46 47 48 51 53 58 59 61 65 67 68 70 74 76 77 78 80 85 93 99 100 103 106 109 110 119 122 134 143 145 146 167 174 182 183 189 190 197 211 234 237 248 253 257 259 260 264 267 270 278 284 285 290 297 300 301 304 307 312 315 318 321 328 331 335 337 340 341 347 350 365 369 374 380 381 383 386 387 388 392 393 397 402 403 409 419 420 426 431 435 436 438 439 445 447 457 465 491 492 మరియు 495.

అమ్‌స్టర్‌డాం మ్యూజియం

వాద్య పరికరాల బహూకరణ

న్యూఢిల్లీ, జులై 12

ఆమ్‌స్టర్‌డాంలోని రాయల్ ట్రాపికల్ ఇన్‌స్టిట్యూట్ తాలూకు మ్యూజియంకు ఈనెల 10వ తేదిన కిర్లాండ్స్‌లోని భారత రాయబారి శ్రీ ఆర్. కె. టాండన్, భారతీయ వాద్య పరికరాలను కొన్నింటిని బహూకరించారు.

ఆ ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి డా॥ సలోటరు వాటిని స్వీకరించి, అందుకుగాను భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

ఆగ్రా, జులై 12

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ చంద్రభాను గుప్తా ఈ నెల 21 నుండి 23 వరకు ఆగ్రాలో పర్యటించి, ఆగ్రా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలతో సమావేశమగుదురని తెలిపారు.

ఖాదీ కమీషన్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 12

ఖాదీ, గ్రామ పరిశ్రమల కమీషన్ ఈ నెల 15 నుండి 17 వరకు సమావేశమగుదురని తెలిపారు.

ఢిల్లీ పోలీసు

న్యూఢిల్లీ, జులై 12

ఢిల్లీ పోలీసు ఈ నెల 14 నుండి 16 వరకు సమావేశమగుదురని తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

న్యూఢిల్లీ, జులై 12

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ నెల 14 నుండి 16 వరకు సమావేశమగుదురని తెలిపారు.

చిన్న నీటిపారుదల పథకాలు

పూర్తిగా అమలు పరచాలని ఆలోచన

న్యూఢిల్లీ, జులై 12

చిన్న నీటిపారుదల కార్యక్రమాలను అమలు పరచటంలో యెదురవుతున్న కష్టాలు, ఆపగ కాలమాత్వరగాను, పూర్తిగాను అమలు పరచటానికి తీసుకోవలసిన చర్యలు వీటిని గురించి, సమాజ వికాస, పంచాయతీరాజ్ విషయమై ఢిల్లీలో ఈనెల ఆఖరి వారంలో జరిగే వార్షిక సమావేశంలో చర్చిస్తారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలములో 128 లక్షల యకరాలకు ఈ చిన్న నీటిపారుదల పథకాలను అమలు పరచాలని మొదట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ లక్ష్యాన్ని 50 శాతం పెంచాలని జాతీయ అభివృద్ధి మండలి 1962 నవంబరులో, వ్యవసాయోత్పత్తిని పెంపొందించాలన్న దృష్టితో నిర్ణయించింది. 1961-62 అభివృద్ధికాపరోత్పత్తి విభాగంలో 12 లక్షల యకరాలు, సమాజ వికాస విభాగంలో 8.71 లక్షల యకరాలకు ఈ పథకాలను అమలు పరచాలని అంచనా వేశారు. ఎక్కువగా కృషి చేయవలసి వున్నదన్న విషయాన్ని ఈ అంకెలు సూచిస్తాయి.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్‌లో చిన్న చిన్న ఇరిగేషన్ చెరువులను పంచాయతీల ఆధ్వర్యం క్రింద పునరుద్ధరించారు. అయితే పంచాయతీల ఆదాయం తగినంతగా లేనందున వీటికి రేపర్లను ప్రభుత్వ ఖర్చుపైనే నిర్వహించవలసి వుంటోందని తెలుస్తున్నది. ఉన్న వనరులను పూర్తిగా వినియోగించుకోటానికిగాను ప్రతి రాష్ట్రంలోను సర్వే అవసరమైనట్లు తోస్తున్నది. దీనివలన ఆ రాష్ట్రానికి ఈ చిన్న నీటిపారుదల పథకాల విషయం ఒక బృహత్పథకాలిక యోచనా కాగలదు. సిమెంటు, ఉక్కువంటి ప్రధాన వస్తువులు కొరత పడిన దున చాలా రాష్ట్రాలలో ఈ పథకాల అమలు విషయంలో బాగా అభివృద్ధి జరగటం లేదు.

నష్టంలేకుండా వ్యవసాయానికి నీటిని వినియోగించుకోటంలో పరిశీలనలు జరపటానికి ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కొన్ని పథకాలను సమ్మతించింది. వీటికి నూటికి నూరు పాళ్ళు సబ్సిడీ యిస్తారు. వీటిని పూర్తిగా వినియోగించుకోటానికి అనుసరించవలసిన పద్ధతులు ఈ పథకాలవలన తెలియగలవు.

పంచదార్ అధ్యక్షుని పదవీచ్యుతి

పనాజీ, జులై 12

సైనిక నాయకులచే పదవీభ్రష్టం చేయబడిన ఈక్వెడార్ అధ్యక్షులు జూలియో అరోసెమ్నా గతరాత్రి ఈక్వెడార్ సైనిక విమానములో ఇక్కడికి వచ్చారు. విదేశాంగ మంత్రి ఆ పరిస్థితిని వివరించి అశ్రయ మిచ్చారు.

జులై 22 న నగరానికి ప్రధాని నెహ్రూ రాక

హైదరాబాదు, జులై 12

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి రేపు ఉదయం హైదరాబాదుకు వచ్చి మరునాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని వెంటనిడుకొని నాగార్జున సాగర్‌కు వెళ్ళుతారు.

జులై 22న ప్రధాని నెహ్రూ హైదరాబాదుకు వస్తారు, 26వ తేదిన మహిళా రాజకీయ మహాసభకు శ్రీకారంభోత్సవం చేయ అంగీకరించారు.

పశ్చిమ టిబెట్‌కు పాకిస్తాన్ సరుకులు

ధాన్సూ, జులై 12

పశ్చిమ టిబెట్‌లోని చైనీయులకు అవసరమైన సామాగ్రిని పాకిస్తాన్ సరఫరా చేస్తున్నది, "ఓక్లాకోట్, గానిమా, గార్టాకు మండలినుండి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరుకు లారీలద్వారా పంపబడుతున్నది. ఈ మండలిలో భారత సేనాధిపతి వర్తకులు వ్యాపారముచేసే వారు చైనీయులు వీరివ్యాపారాన్ని మూయించారు.

ఈ టిబెట్ వ్యాపార కేంద్రాలకు వెళ్ళిన నేపాలీ వ్యాపారస్తులలో భారత కరెన్సీని అడిగినవారిని చైనీయులు నానాఇబ్బందులు పెట్టడమే కాక చైనా కరెన్సీని వారివద్దగల సరుకుల బలవంతంగా లాగుకుంటున్నారట. మానసరోవర ప్రాంతంలో పాకిస్తాన్ సుడి దిగుమతి చేసుకోబడిన సామగ్రి పంపిణీ చేయబడుతున్నదట. చైనీయులు పెట్టే ఇబ్బందులవల్ల టిబెటియనులు తమ గొర్రెల పెంపకాన్ని సరిగా చేసుకోలేక పోతున్నారట.

పబ్లిక్ ఎకౌంట్లు సంఘం

న్యూఢిల్లీ, జులై 12

పబ్లిక్ ఎకౌంట్లసంఘం ఈనెల 10. 11 తేదీలలో శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షతక్రింద సమావేశమై, 1961-62కు అప్రోప్రియేషన్ ఎకౌంట్లను (రైల్వేలు), 1968కు ఆడిట్ రిపోర్టును చర్చించిందని ఈనాడు పార్లమెంటు భవనంనుండి వెలువడిన పత్రికా ప్రకటనలో తెలుపబడి ది.

పాఠశాలకుచిన్నబాలిక ప్రారంభోత్సవం

నల్లగొండ, జులై 12

ప్రారంభోత్సవాలు పెద్దవాళ్లు జరపడం అనూచానముగా వస్తూన్నది. అయితే ఒక పిన్న వయస్కురాలు సైతం ప్రారంభోత్సవం జరిపిన సంఘటన ఇక్కడ జరిగింది.

రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ అనంతరామన్ ఇటీవల చౌటుప్పల పంచాయతీ సమితిని సందర్శించినప్పుడు "ప్రజలవిరాళాలతో నిర్మితమైన ఒక క్రొత్త పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరుపవలసిందిగా సమితి అధ్యక్షుడు ఆయన్ని కోరారు. శ్రీ అనంతరామన్ వెంటనే ఆ పాఠశాలలో అందరికన్న పిన్నవయస్కురాలైన కుమారి సుజాతకు పిలిచి భవనానికి ప్రారంభోత్సవం జరుపవలసిందిగా కోరారు. కుమారి సుజాత ఆయన కోరిక ప్రకారం భవనానికి ప్రారంభోత్సవం జరిపింది. ఈభవనం 4600 రూపాయలవ వ్యయంతో నిర్మితమైనది. ఆమొత్తంలో రు. 1200 మేరకు శ్రమదానాలు విరాళమిచ్చారు. ఈపాఠశాల విద్యార్థులసంఖ్య 155. బాలలు పరిరక్షణ ఉద్యమాని శ్రీ అనంతరామన్ ఉద్ఘాటించారు. సమితిఅధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి పాఠశాలకు 10 బ్లాకిట్లు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

పరిశ్రమలకు క్రొత్త కేంద్ర సలహా మండలి

న్యూఢిల్లీ, జులై 12

పరిశ్రమల శాఖలకు కేంద్ర సలహా మండలి పునరేర్పాటు చేయబడింది. ఈ క్రొత్త మండలికి వ్యాపార, పరిశ్రమల మంత్రిత్వశాఖ మంత్రి అధ్యక్షుడుగా వుంటారు.

పారిశ్రామిక యజమానులు, ఉద్యోగులు, వినియోగదారులు, ఉత్పత్తిదారులకు ప్రాతినిధ్యం వహిస్తూ 25 మంది దీనిలో సభ్యులుగావుంటారు.

1963 జులై 5 నుండి రెండేళ్ళపాటు ఈ క్రొత్త కేంద్రసలహామండలి పని చేస్తుంది.

మీ వ్యాపారాభివృద్ధికి చక్కని సాధనం

సూత్రధారి

త్రైమాసిక పత్రిక ఆంగ్లము
షష్ఠ పత్రిక తెలుగు

చదవండి

ప్రధాన కార్యస్థానం: రాజ్ మొహల్లా, హైదరాబాద్.
శాఖ: నెం. 62, సూర్యనారాయణచెట్టి వీధి, మద్రాసు-13.
సంపాదకులు: వి. కృష్ణారావు
సంయుక్త సంపాదకులు: కూర్మా కస్తూరిబాయి
సాలువందా: రూ. 11/- మాత్రమే. ప్రత్యేక సంచికలతో సహా
డాక్టర్ యస్. సంజీవరెడ్డి జన్మదిన ప్రత్యేక సంచిక 220 పేజీలు
వెల రూ. 4/- అమ్మడానికి సిద్ధంగా ఉంది.
ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ప్రథమ మహాసభ ప్రత్యేక సంచిక
ప్రచురణ తేదీ: 26-7-63, వెల. రూ. 1/-
ఏజంట్లకు కమీషన్ 25%

చైనా-పాకిస్తాన్లమధ్య విమాన సంబంధాలు

గిల్గిట్, స్కార్డూవిమానాశ్రయాల విస్తరణ ప్రయత్నం

రావల్పిండి, జులై 12

చైనా-పాకిస్తాన్ల పశ్చిమ ప్రాంతాల విమాన సంబంధాల ద్వారా కలిపే అవకాశాలు కాన్పిస్తున్నాయి.

లాహోర్‌ను చైనా యొక్క సింకియాంగ్ రాష్ట్రంలోని కాషర్‌తో విమాన సర్వీస్ ద్వారా కలిపే ప్రతిపాదన కలదు. రావల్పిండి పెకింగ్‌ల విమాన సంబంధం ద్వారా సన్నిహితం చేసేందుకై గిల్గిట్, స్కార్డూ విమానాశ్రయాల విస్తరించేఅవకాశం ఉన్నది. కాంటన్ హాంఫైల్ మీదుగా టోక్యోకు తనవిమానాల నడిపేందుకు పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్ లైన్స్ ఈమధ్య చైనాఎయిర్ లైన్స్‌తో ఒక ఒప్పందాన్ని చేసుకుంది. ఈ ఒప్పందంపై యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వం తనఅయిష్టతనువ్యక్తపరచిందిగూడా. ఐనా ఈ అమెరికన్ అభిప్రాయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం లెక్కచేయలేదు.

ఐ. ఎన్. టి. యు. సి. వర్గాల మధ్య ఐక్యతకు కృషి

హైదరాబాదు, జులై 12

రాష్ట్ర కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమక్షంలో తెలంగాణా ప్రాంత ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు సమావేశమై కార్మికులకు యజమానుల మధ్య ఉత్పన్నమయ్యే అన్ని తగాదాలు పరస్పర సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. దేశ అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కార్మిక ఉద్యమం ముఖ్యంగా ఐ. ఎన్. టి. యు. సి. ప్రయోజనాల కొరకై కృషి చేయాలని అంగీకరించ బడింది.

డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి

ఈనెల 21న హైదరాబాదురాక

హైదరాబాదు, జులై 12

కేంద్ర సమాచారమంత్రి, డా॥ బెజవాడ గోపాల్ రెడ్డి యీ నెల 21వ తేదీ ఉదయం 9 గం. 25 నిమిషాలకు హైదరాబాదు వస్తారు. ఈ నెల 23వ తేదీరాత్రి 8 గం. 10 ని. లకు బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో పూనాకు వెళతారు.

టోగో ప్రభుత్వానికి భారత పరిగణన

న్యూఢిల్లీ, జులై 12

టోగో కొత్త ప్రభుత్వాన్ని పరిగణించి దౌత్య సంబంధాలను పునరుద్ధరించటానికి భారతప్రభుత్వంనిర్ణయించి లాగోస్‌లోని భారత హైకమీషనరు శ్రీ వి. యస్. హాక్సార్ టోగో రాయబారిగా కూడా వుంటారని కేంద్ర విదేశ వ్యవహారాలు మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

నగర, జిల్లాల ప్రజలకు

హెచ్చరిక !!!

"మేము డాక్టర్ లుక్మాన్ ప్రతినిధులము, వారి నియుక్తులము, శిష్యులము, అటూ, అంతతో ఆగక, వారి బంధువులము, అంతటా కూడ ఉండవచ్చు కొందరు అట్టివారు మా పని నుండి తొలగింపబడినవారో, మా పని వదలి పరుగెత్తినవారో, మా పేరుపై బ్రతుకవెచ్చి ప్రజలను మోసపుచ్చువారో అయి యుందురు.

"మా ప్రతినిధులు గాని, శిష్యులు గాని, ఎవ్వరూ పట్టణములో నైనా, జిల్లాలలోనైనా లేరు

అని ఇందుమూలముగా మీ కందరికి తెలుపుచున్నాము.

గతములో డాక్టర్ లుక్మాన్ జిల్లాలుపర్యటించుచుండిరి. కాని మధ్యలో రెండు షోరూములుండుటవలన వారి పర్యటనల నాపుకొనిరి. ఇప్పుడు మరల పూర్వమువలెనే పర్యటనలు ప్రారంభించనున్నారు.

కల్లాబొల్లి వైద్యులు మీ అమూల్యములైన కండ్లను పాడుచేయకుండచూచుకొనుడు

సూచన :- మా ప్రత్యర్థుల పదంతులకు తావునీయకుండుటకు గాను ఈ ప్రకటన చేయుచున్నాము. ప్రజల సౌకర్యార్థమై మా సుల్తాన్ బజారులోని షోరూమును, నిజాం పాహి(జవహర్‌లాల్)రోడ్డులో నున్న "జనతా ఆప్టిషియన్స్"కు మార్చితిమి. దీనియందే వారి నివాసము, కర్మాగారము గలవు. రెండు షోరూములుండుటవలన ప్రజల కిబ్బంది కలుగుచుండుటనుబట్టియే యిట్లు చేసితిమి. ఇప్పుడు మీరట్లు రెండు షోరూములకు తిరుగుటయందు శ్రమ, ధన, కాల నష్టములు లేకుండ (ఒక్కటే ఒక్క జనతా ఆప్టిషియన్స్‌ను ఉంచినాము.)

మా ప్రత్యేకతలు:-

కంటి పరీక్ష నూటికి నూరు పాళ్ళు ఖచ్చితముగా జరుగును. సరసమైన ధరలకు స్థాయికందు కొనిన కంటి అద్దములు మావద్ద దొరుకును. పైగా మా వాడుక దార్శ (గిరాకీల)నుండి పరీక్ష ఫీజు గూడ తీసికొనబడదు.

50 ఏండ్ల నుండి ఉంటున్న షోరూము, కర్మాగారము, కండ్ల దవాఖానాలపై మరియు తాత తండ్రుల తరముల నుండి వచ్చుచున్న అనుభవము పై నమ్మకముంచండి.

డి నేజర్

షోరూమ్, కార్ఖాన మరియు కండ్ల దవాఖాన

డా॥ ఎస్. ఎం. లుక్మాన్

జనత ఆప్టిషియన్

జవహర్‌లాల్ (నిజాం పాహి)రోడ్

హైద్రాబాద్ (ఆం. ప్ర)

ఫోన్ త్రాత్త నెం. 41141

సెంట్రల్ రైల్వే

ప్రకటన

కాచిగూడ పార్సిల్ ఆఫీసు నోటీసు బోర్డు పైన ప్రకటించబడినజాబితాలో గల ప్రకారం కాచిగూడ పార్సిల్ ఆఫీసులో ఎవరికీ హక్కు లేనివి, తెలియక చేసినట్టి పార్సిళ్ళను భారతాధ్యక్షుని తరఫున ఇండియన్ రైల్వేల చట్టము 55, 56 సెక్షన్ల ప్రకారం 28-7-1968 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంకు వుంచబడిన వస్తువుల రకము, పరిమాణము సరైనదని వర్ణించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు మరియు వేలం నుండి వస్తువుల నిలిపి వేయుటకు హక్కు కలిగియున్నారు. అమ్మకమునకు గల వస్తువులను కాచిగూడ పార్సిల్ ఆఫీసులో వేలనకు 2 రోజుల ముందు పని వేళలలో తనిఖీ చేసుకో వచ్చును.

శోభకృత్ సం॥ ఆషాఢ బ॥ సప్తమి రా 8-88 ఉ భా వ 12-54 రా వ 12-18 మొ: 1-44 వరకు (శాలివాహన శకము: 22-4-1886) 18-7-1968 శని వారము

" భేరీశంఖాదికనా నారవములు పొడమెనేని నాతఁడుదానంగాఁతెంపఁ బడఁడు వీత వికారస్థితిఁ బొలిచి యుండు గగనము భంగిన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 జూలై 1968

శని వారము

రష్యా-చైనా విభేదాలు

—(o)—

మాస్కోలో రష్యా-చైనా కమ్యూనిస్టుపార్టీల ఉన్నత ప్రతినిధి వర్గాల మధ్య జరుగుచున్న సిద్ధాంత సంబంధమైన చర్చలను గురించి రకరకాల వార్తలు వినబడుచున్నవి; కమ్యూనిస్టు కూటమిలోని రెండు ప్రముఖ దేశాల మధ్య జరుగుచున్న యీ చర్చలు సంప్రదింపులు సఫలమయ్యెడి సూచనలు యేమాత్రము లేవని సర్వత్రా ఊహాగానాలు చేయబడుచున్నవి. ఇవి కేవలము ఊహాగానాలని అనలేము; రష్యా-చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య ఉన్నత స్థాయిలో ప్రారంభమైన సిద్ధాంత చర్చలు విఫలము కాగలవని చెప్పుటకు తగినన్ని బలమైన ఆధారాలు కనుపించుచున్నవి. ఫలితాలు యెట్లున్నను మొత్తానికి రష్యా చైనాల మధ్య తలయెత్తిన విభేదాలు, ఆ విభేదాల పరిష్కారానికని ప్రారంభమైన యీ చర్చలు ప్రపంచములోని అన్ని దేశాలదృష్టిని ఆకర్షించుచున్నవి. మాస్కో సిద్ధాంత చర్చలలో పాల్గొనుచున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గానికి రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సుస్లోవ్, చైనాప్రతినిధి వర్గానికి చైనాకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి టింగ్ సియావో పింగ్ నాయకత్వము వహించుచున్నారు. రష్యా-చైనాకమ్యూనిస్టుపార్టీల మధ్యఉన్న తీవ్రమైన విభేదాల వలనే సుస్లోవ్-టింగ్ సియావో పింగ్‌ల వ్యక్తిత్వాల మధ్య గూడ తీవ్రమైన వైరుధ్యమున్నదని చెప్పవచ్చును. టింగ్ సియావో పింగ్ వలె సుస్లోవ్ కపటి, జిత్తులమారి, కరడుగట్టిన ముతక కమ్యూనిస్టు సిద్ధాంతాలనుపట్టుకొని వ్రేళ్లాడేమూఢుడు పిడివాదిఖాడని కమ్యూనిస్టు వర్గాల వారి అభిప్రాయము.

మాస్కో సిద్ధాంత చర్చలు నూటికి నూరు పాళ్ళు విజయవంతము కావని చెప్పుటకు చాల కారణాలు కనబడుచున్నవి. మాస్కో చర్చలు ప్రారంభము కావడానికి ముందు రష్యా-చైనా సంబంధాలను మరింత చెడగొట్టిన రెండు సంఘటనలు జరిగినవి; కృశ్చేవ్‌ను, సోవియటు కమ్యూనిస్టు పార్టీని యిష్టము వచ్చినట్టు దుయ్యబట్టుచు చైనా కమ్యూనిస్టు పార్టీ జూన్ లో వెలువరించిన ఒక సమాధాన ప్రకటనను కొందరు చైనా దౌత్యకార్యాలయ అధికారులు చైనా విద్యార్థులు మాస్కోలోను, రష్యాలోనంతటా పంచిపెట్టుట సంభవించినది. ఈ జవాబు ప్రకటనను సోవియటు ప్రభుత్వము నిషేధించినది; అందుచేత తన ఆజ్ఞలను, అధికారాలను ధిక్కరించి యీ సమాధాన ప్రతిని పంచిపెట్టినందుకు ఐదుగురు చైనా దౌత్య ప్రతినిధులను, విద్యార్థులను తమ దేశమునుండి సోవియటు ప్రభుత్వము బహిష్కరించి వేసినది. సోవియటు దేశమునుండి బహిష్కరించబడిన యీ ఐదుగురికి పెకింగులో వీరోచిత సన్మానము జరుపబడినది; యీ సన్మానము సోవియటు ప్రభుత్వానికి గాయముమీద కారము చల్లినట్టు బాధను కలిగించినది. ఇంతవరకు కమ్యూనిస్టుపార్టీల మధ్య ఉన్న తగవులు యిప్పుడు ప్రభుత్వ స్థాయికి ప్రాకిపోయినవి; తమ సార్వభౌమాధికారమును ధిక్కరించి, తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనిన వారికి సన్మానముచేయుట తీవ్రమయిన విషయమని సోవియటు ప్రభుత్వము ప్రకటించినది. కమ్యూనిస్టు రాజ్యాల కూటమిలో, "సార్వభౌమాధికారము"ను గురించి "అంతరంగిక వ్యవహారాలలో జోక్యము"ను గురించి మాటలు వినవచ్చుట గమనించదగిన విశేషము.

ఒక వైపున "అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ద్రోహివి" నీవంటే నీవని ఖండన మండనలు జరుగుచుండగా మరొకవైపున 'లెనిన్ పర్వతము' మీద రష్యా-చైనా కమ్యూనిస్టుపార్టీలమధ్య చర్చలు జరుగుచున్నవి. ఈచర్చలు ప్రారంభము కావడానికి ముందు కృశ్చేవ్ కమ్యూనిస్టు కూటమిలోని తన అనుచరుల నిబ్బరాన్ని, తనకు లభించగల బలాన్ని ఒకసారి అంచనా వేసుకొనినాడని గూడ చెప్పవచ్చును. ఒక పెట్టుబడిదారుని చంపడము కొరకు ఒక లక్షమంది కార్మికుల ప్రాణాలను బలియిచ్చుట వివేకము కాదని శూర్పుజర్మనీ సంప్రదింపుల తరువాత మిస్టరు కృశ్చేవ్ ప్రకటించినాడు. అంటే మిస్టరు కృశ్చేవ్ ప్రపంచ యుద్ధానికి యెంత మాత్రము అంగీకరించడని యీ ప్రకటన సూచించుచున్నది. కాని మావో ముఠాకు యిది యెంత మాత్రమును నచ్చదు; ప్రపంచ యుద్ధానికి కృశ్చేవ్ అంగీకరించినచో యిక మరే విషయానికైనా మావో ముఠా అంగీకరించగలదు. కాని మావో ముఠా యుద్ధ పిపాసను సోవియటు చల్లార్చగలదని చెప్పుటకు తగినన్ని అవకాశాలు కనుపించుట లేదు.

ధర్మపురి మహిళా మండల ప్రథమ వార్షికోత్సవం

కరీంనగర్, జులై 17

కరీంనగర్ జిల్లాలోని కల్లోడ బ్లాకుకు చెందిన ధర్మపురి మహిళా మండలి ప్రథమ వార్షికోత్సవం గత నెల ఆఖరు వారంలో జరుపబడింది.

ఈ వార్షికోత్సవానికి మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి రాధాబాయమ్మ అధ్యక్షత వహించారు.

కల్లోడ సమితి అధ్యక్షులు శ్రీ జి. ధర్మారావు ప్రారంభోత్సవం చేశారు.

ప్రముఖ స్థానిక అధికారులు అనధికారులు ఈఉత్సవాల్లో పాల్గొన్నారు.

రంగోళి, టీ తయారు చేయడం, కుట్టు పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంచబడ్డాయి

మహిళామండల కార్యదర్శి శ్రీమతి కె. ఎస్. రాధికా వార్షిక నివేదిక చదివారు.

స్థానిక బాలానంద సంఘము సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించింది.

నల్లగొండలో రోడ్లనిర్మాణానికి రు. 17 లక్షలు కేటాయింపు

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, జులై 12

నల్లగొండ జిల్లాలో రోడ్లనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17 లక్షల రూపాయలు కేటాయించిందని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి వెల్లడించారు.

వివిధ గ్రామాలకు రోడ్డు మార్గాలు కలపడానికిగాను దాదాపు 25 లక్షల రూపాయల వ్యయంతో కూడుకొన్న 223 మైళ్ల పొడవుగల 72 రోడ్డుపనులను జిల్లా పరిషత్తు చేపట్టిందనిఆయన అన్నారు.

1961 - 63 సంవత్సరకాలములో 11 లక్షల 28 వేల రూపాయలుఖర్చు చేయబడ్డాయనీ, 1963 - 64 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరుచేసిందని చైర్‌మన్ తెలిపారు.

కమ్యూనికేషన్‌లకు సంబంధించి నల్లగొండ జిల్లా వెనుకబడి ఉందని శ్రీ జి. యస్. రెడ్డి అన్నారు.

ప్రస్తుతం తాలూకా హెడ్ క్వార్టర్లకు మాత్రమే మంచి రోడ్లు కలుపబడ్డాయనీ, పల్లెగూడెముండి తొర్రూరుకు మరో రోడ్డు నిర్మించబడుతున్నదనీ, నల్లగొండ జిల్లాకు మొత్తము 590 మైళ్ల పొడవుగల రోడ్లు ఉన్నాయని తెలిపారు. జిల్లావైశాల్యము 5888 మైళ్ళు.

తృతీయ ప్రణాళికా కాలములో నల్లగొండ జిల్లాలో రోడ్ల నిర్మాణానికి 29 లక్షలు కేటాయించబడినవి. ద్వితీయ ప్రణాళికాకాలంలోనల్లగొండజిల్లాలో రోడ్ల అభివృద్ధికి 33 లక్షల 55 వేలు ఖర్చు చేయబడినవి.

రామాయనంపేట, హుజూర్‌నగర్ ఆలేర్, దేవరకొండ, సూర్యాపేట్‌లలో సైన్సు లేబరేటరీల నిర్మాణానికి ఒక లక్ష 50 వేలు రూపాయలు మంజూరు అయినవని శ్రీ జి. యస్. రెడ్డి తెలిపారు.

ప్రధానోపాధ్యాయుల విద్యా సంఘాల సమావేశం

నల్లగొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా సంఘాల అధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహించి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ విద్యాప్రమాణాలను పెంచవలసిన ఆవశ్యకత యెంతో ఉందని అన్నారు.

సిబ్బంది స్థితి గతులు. యేర్పాట్లు, కొత్త తరగతులను ప్రారంభించే సమస్యలను చర్చించడానికే ఈసమావేశం ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత పాఠశాల విభాగాలకు రు. 1500, మాధ్యమిక పాఠశాల విభాగాలకు వెయ్యి రూపాయలు ప్రజలు విరాళమిస్తే కొత్త తరగతులు ప్రారంభించబడతాయని జిల్లాపరిషత్తు అధ్యక్షుడు అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి కావలసిన విరాళాలు ఇవ్వాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆర్. టి. సి. బస్‌స్టాండు పరిస్థితి

నల్లగొండ నుండి హైద్రాబాదు-ఖమ్మం, భువనగిరి, మహబూబ్‌నగర్, మిర్యాలగూడెం యింకా అనేక ప్రాంతాలకు ఆర్. టి. సి. బస్సులు వెళ్ళుచున్నవి. కొన్ని వందల నుండి ప్రతి రోజు నల్లగొండనుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేయుచుంటారు.

నల్లగొండ జిల్లా కేంద్రముతోని ఆర్. టి. సి. బస్‌స్టాండు వద్ద ప్రయాణికులకు కనీసం కూర్చొనడానికికూడా సౌకర్యం లేదు. బస్ స్టాండు ఏర్పాటు ఒక ఇరుకు ప్రదేశంలో జరిగినది.

ఆకొద్ది ప్రదేశంలో వివిధప్రాంతాల నుండి వచ్చి ఆగిన బస్సులు మిగతా కొంత స్థలంలో రిక్షా బండ్లు, సోడా బండ్లు, హార్డ్‌వేర్ మాల్ వీధానాదుకాణాలు ఆక్రమించుకొనడంలో మిగిలిన కొద్దిస్థలంలో అనేక మంది ప్రయాణికులు తాము ప్రయాణం చేయు బస్సు వచ్చువరకు లేదా బయలుదేరునంత వరకు నిల్చుండి మాత్రమే నిరీక్షించవలసి యుంటుంది. చలిమరియు వేసవి కాలములో ప్రయాణికులు ఎలాగో ప్రయాణం చేయగలుగుతారు కాని వర్షాకాలములో బస్ స్టాండువద్ద ప్రయాణికులు పడే అవస్థ దయనీయంగా యుంటుంది.

పురుష ప్రయాణికులు వర్షం పడగానేకొందరుప్రక్కనయున్నఅయ్యర్ హోటల్ లో ప్రవేశించి చాలసేపువరకు బస్ కొరకు వేచియుంటారు. కాని స్త్రీ ప్రయాణికులు స్త్రీలనువెంటబెట్టుకొని ప్రయాణించే కుటుంబీకులు వారి సరకులు వర్షమునకు తడవకుండ తప్పని సరిగా జరగవలసినదే. వాతావరణ ప్రతికూల్యానికి తట్టుకోలేని ప్రయాణీకులు తాము ప్రయాణంచేయవలసిన బస్‌లోనైనా ప్రవేశించదలచిన, బస్ బయలుదేరటానికి ఇంకా టైం చాలా వుంది. బస్ ఎక్కడానికి వీలులేదని బస్ డ్రయివర్ మరియు కండక్టర్ గారి సంయుక్త ప్రకటన బస్‌లోనుంచి వినవస్తుంది.

అయితే యీవిధమయిన హెచ్చరికలు కొందరు కండక్టర్లు, డ్రయివర్లు మాత్రమే చేస్తారు. స్థానికబస్‌స్టాండ్ వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం షెడ్స్ వేయాలని లోగడ చాలా సార్లు గోలకొండ పత్రిక వార్తల రూపకంగా సూచించి యున్నది. అయినా ఇంత వరకు యేవిధమైన చర్యలు గయికొనబడలేదు. స్థానిక బస్ స్టాండు వద్ద ప్రయాణీకులకు సౌకర్యము కలిగించటానికి షెడ్స్ వేయటానికి ఆర్. టి. సి. సంస్థ ఉక్రమించగలదని ప్రజలే కోరబడుచున్నది.

బాపనివెల్లెంల పంచాయతీ కార్యాలయంలో దొంగతనము

నల్లగొండ డివిజన్‌లోని బాపనివెల్లెంల గ్రామ పంచాయతీ కార్యాలయంలో దొంగతనము జరిగినట్లు తెప్పబడుచున్నది. ఒక రేడియో సెట్ (బ్యాటరీ లేకుండా) మరియు పంచాయతీకి సంబంధించినరికార్డు దొంగిలించబడినవి. కొద్దిరోజుల తరువాత పంచాయతీ రికార్డు ఒక బావిలో కనబడినట్లు తెలియుచున్నది.

బాలల చిత్రాల తయారీ

1968-64కు 5 లక్షల వ్యయంతోకూడిన కార్యక్రమం

బొంబాయి, జులై 12

బాలలఫిల్ము సంఘం తాలూకు కొత్తగా యేర్పాటైన నిర్వహణ మండలి మొన్నబొంబాయిలోజరిగిన దాని మొదటిసమావేశంలో, 1968-64 లో పదకొండు బాలలచిత్రాలను తయారు చేయాలన్న కార్యక్రమాన్ని సమర్పించింది. ఈ చిత్రాలను తయారు చేయటానికి రూ 5 లక్షలు ఖర్చుఅవుతుందని అంచనా వేశారు. రేడియో, సమాచార మంత్రిత్వశాఖ మంత్రి, ఈ నిర్వహణ మండలి అధ్యక్షుడుఅయిన డా॥ బి. గోపాలరెడ్డి అధ్యక్షతవహించారు. ఈ మండలి సభ్యులు అందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ ఈ బాలల ఫిల్ము సంఘం తాలూకు ప్రధాన పాలనాధ్యక్షులు శ్రీ ఇజామీరు, ఈ సంవత్సరం చిత్రాల తయారీకార్యక్రమాన్ని గురించి వివరించి, "ఫతూర్ బాలక్" బూంద్ బూంద్ సే సాగరు" అన్న చిత్రాలు అప్పుడే పూర్తయి విడుదలకు సిద్ధంగా వున్నాయని చెప్పారు. "కోతి- మొసలి", "అగుల్ బంది" అన్న చిత్రాలు గూడా ఈ సంవత్సరం తయారవుతాయని అన్నారు.

పరిపాలనా సంబంధమైన విషయాలు చాలావాటిని ఈ నిర్వహణ మండలి చర్చించింది. 1962-63కు ఈ సంఘం వార్షిక నివేదికను కూడా సమ్మతించింది.

ఈ సంఘం కార్యాలయాన్నీ, స్టూడియోలను ఎక్కడ యేర్పాటు చేయాల్సింది పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించారు, ఇది త్వరలో నివేదిక సమర్పించాలని సూచించారు. 1963ఆగస్టు-సెప్టెంబరులలో ఈబాలల సంఘపు వార్షిక సమావేశాన్ని జరపాలని నిశ్చయించారు.

ఈ బాలల ఫిల్ము సంఘం 1955 మేలో యేర్పడి సంఘాల రిజిస్ట్రేషన్ చట్టం కింద రిజిస్టరు చేయబడింది. బాలలకు ప్రత్యేకముగా ఉత్సాహకరంగా వుండే చిత్రాలను, వారికి తగిన చిత్రాలను తయారు చేయటం, అట్టి చిత్రాలను తయారుచేసే వారికి సహాయం చేయడం మొదలైనవి ఇది నిర్వహించే ప్రధాన విధులతో వున్నాయి.

ప్రధానోపాధ్యాయిని సాహసం

హైద్రాబాదు, జులై 12

స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని (ధావని - ఇ - నాద్ - ఇ - అలీబేగ్) శ్రీమతి ముస్తఫాబేగ్ నిన్న అపూర్వ ధైర్యసాహసాలూ, సమయస్ఫూర్తి ప్రదర్శించి, కూలిపోయిన గది కప్పు నుండి కొంతమంది బాలికలను రక్షించగలిగారు.

మధ్యాహ్న విశ్రామ కాలమందు పదవ తరగతి గది పైకప్పు కూలిపోయిన సందర్భంలో కొందరు బాలికలు ఆ గదిలో ఉండినారు. ఈ విషయం విన్నవెంటనే ప్రధానోపాధ్యాయిని, ఇతర ఉపాధ్యాయినులతో కూడి ఆ స్థలానికి హుటాహుటిన వెళ్ళి బాలికలను రక్షించారు.

వనమహోత్సవ కార్యక్రమాలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొక్కను నాటుటకు యేర్పాటు చిత్రం.

రామగుండం వద్ద మూడు విద్యుదుత్పాదక కర్మాగారాల స్థాపన

ప్రభుత్వవిధానంతోఎట్టి వైరుధ్యం లేదని డా॥ ధర్మతేజ వివరణ

హైద్రాబాదు, జులై 12

రామగుండంవద్ద 200 మెగావాట్ల మూడు థర్మల్ విద్యుదుత్పాదకకర్మాగారాలను నెలకొల్పాలన్న తన ప్రతిపాదనకు, ప్రభుత్వపారిశ్రామిక విధానంతో ఎట్టి వైరుధ్యం లేదని ప్రముఖ పారిశ్రామికవేత్త డా॥ ధర్మతేజ వెల్లడించారు.

తన ప్రతిపాదనలపట్ల పత్రికలు పోత్సాహాన్ని ఇస్తున్నాయనీ, ప్రజలు కూడా ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో నెలకొన్న విద్యుచ్ఛక్తి కొరతను పూరించాలన్న ఉద్దేశ్యంతోనే తాను ఆంధ్రప్రదేశ్‌లో ధర్మల్ కర్మాగారాన్ని స్థాపించ సంకల్పించానని డా॥ తేజ్ అన్నారు.

తీవ్రకొరత ఉన్నప్పుడు దాన్ని పూరించడానికి ప్రైవేటు వ్యక్తులు బాధ్యత వహించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన అన్నారు.

ప్రతిదానికీ ప్రభుత్వంపై ఆధారపడడం శ్రేయస్కరం కాదన్నారాయన.

డబ్బుసమకూర్చి, యంత్రపరికరాలు సమకూర్చి, కర్మాగారం నెలకొల్పడమే తన కర్తవ్యమని డాక్టర్ తేజ అన్నారు.

ఇలాచేయడంవల్ల ప్రభుత్వం 500 మిలియన్ పైర్లింగ్ మేరకు విదేశ మారక ద్రవ్యం పొదుపు చేయగలుగుతారని ఆయన అన్నారు.

ఈ కర్మాగారం పూర్తి అయిన తర్వాత, ఈ విద్యుదుత్పాదక కర్మాగారం ప్రభుత్వరంగంలోచేపట్టాలన్నది ప్రభుత్వ విధానమైతే తాను అట్టి ప్రతిపాదనను స్వీకరిస్తాననీ, లేకపోతే ప్రైవేటు రంగంలోనే ఉండాలని ఆమోదిస్తే, అదుకూతాను సిద్ధమేనని తెలిపారు.

రామగుండంవద్ద ఈ కర్మాగారం స్థాపించే విషయమై కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ తనకు పూర్తిగా ముద్దత్తు ఇవ్వగలదన్న ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ విషయమై వారు ఆగస్టునెల అంతానికల్లా తుది నిర్ణయం గైకొంటారని ఆయన అన్నారు.

రిపబ్లిక్ థోర్జుకర్మాగారం గురించి మాట్లాడుతూ జులై 18న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దానికి శంకుస్థాపన చేస్తారనీ, తగు సామగ్రికి ఆర్డర్ ఇవ్వబడిందనీ, రెండేళ్లలో రాగలదనీ తెలిపారు.

రష్యా సి. ఐ. డి. శరణాగతి

లండన్, జులై 12

సోవియట్ రష్యా సి.ఐ.డి. అధికారి ఒకరు ఇంగ్లండులో శరణాగతి కోరినట్లు స్కాట్లండ్ యార్డు ద్వారా తెలుస్తున్నది. కొన్ని దినాల వరకూ ఆతడు సి.ఐ.డి.గా వ్యవహరిస్తూనే ఉన్నాడట. ఆస్ట్రేలియాలో రష్యా సి.ఐ.డి. అధికారిగాపనిచేస్తూ 1954లో శరణాగతి నభ్యర్థించిన వ్లాడిమిర్ పెట్రోవ్ స్థాయిలోని అధికారియే ఈతడుకూడానని తెలుస్తున్నది.

బ్రిటన్‌లోని సోవియట్ సంస్థలు ఆతనికయి గాలిస్తున్నవట. ఆతనిని రహస్య స్థలంలోఉంచి గట్టిగా కాపలా పెట్టారు.

విద్యా నిర్వహణలో పరిషత్తుల కృషి

వై. ఎం.సి.ఎ. బహిరంగసభలో శ్రీ వి.పి. రాఘవాచారి ప్రసంగం

హైద్రాబాదు, జులై 12

వికేంద్రీకరణ తొలిరోజులలో జిల్లా పరిషత్తులకు, సమితి బ్లాకులకు విద్యా నిర్వహణను అప్పచెప్పటవల్ల కలుగుతున్న దోషములు వెలిబుచ్చబడినవి. ప్రస్తుతం వికేంద్రీకరణ సంస్థలయందు విద్యా వ్యాప్తికయి, ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుటయందు, విద్యాశాఖలో ప్రస్ఫుటమయ్యే విపరీత పరిపాలనా జాప్యము తొలగించుటయందు అత్యుత్సాహము ప్రదర్శింపబడుచున్నదని శాసన మండలి సభ్యులు శ్రీ వి.పి. రాఘవాచారి గత శుక్రవారం నారాయణగూడాలో వై. ఎం.సి.ఎ.హాలులో ఎడ్యుకేషనల్ రిసర్చ్ అసోసియేషన్ ఆధ్వర్యమున జరిగిన బహిరంగ సభలో వాఖ్యానించారు.

"విద్యా ప్రమాణాలు-పరిశోధన" అను శీర్షికపై శ్రీ రాఘవాచారి ప్రసంగించుచూ యిటీవల నిజామాబాదు జిల్లా పరిషత్తు సెకండరీ స్థాయి ప్రమాణములను పెంపొందించుటకయి నిర్వహించిన పరీక్షా శిబిరమునకు సంబంధించిన నివేదికాంశములను ప్రస్తావించుచూ, రాష్ట్రములో ఇతర జిల్లాలకు నిజామాబాదు మార్గదర్శకమైనదనియు, మహబూబునగరముజిల్లాలో పరిషత్తు అధికారులు విద్యా వ్యాప్తి కార్యక్రమాలపట్ల అత్యాసక్తిచేయుచున్నారనియు, యిట్లే పరిషత్తుస్థాయిలలో నేడు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నవనియు, వీనితో పోల్చిచూస్తే రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుటపట్ల యెట్టి ప్రత్యేక చర్యలు తీసుకొనకపోవడం శోచనీయమనియు, పరిశోధనా రంగంలో ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఆంధ్రప్రదేశ్ మిక్కిలి వెనుకబడిఉన్నదనియు, విద్యా శాఖను సంపూర్ణ వికేంద్రీకరణము చేయుటపట్ల సుముఖులమని అభిప్రాయాలను వెల్లడించారు.

శ్రీ రాఘవాచారికి రిసర్చ్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వి. రుక్మారావు స్వాగతం తెల్పారు. శీర్షికపై జరిగిన చర్చలలో ప్రొఫెసర్ కె. వేదాంతాచారి, కాలేజ్ ఆఫ్ ఎజ్యుకేషన్‌లో ఉపన్యాసకులు శ్రీ సి.యస్. సుబ్బారావు, శ్రీ ఎల్.ఎన్. నాయుడు, జమీస్థాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. రామకృష్ణారావు, శ్రీ కె. రామారావు ప్రభృతులుపాల్గొని తరగతి గదిలోని సమస్యలాధారంగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యా పరిశోధనయందు పాల్గొనాలని సూచించారు

నగర వైదిక ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యమున ఆగాపుర ఆర్య వానప్రస్థాశ్రమమునందు 14 జులై ఆదివారం పురయోగం॥ 8 నుండి 10 వరకు యజ్ఞము ప్రార్థన శ్రీరామేంద్ర ప్రసాదునే పుపన్యాసము పం॥ మున్నాలాల్ మిశ్ర గారిచే వేదోపదేశము జరుగును.

1980 నాటికి విద్యుదుత్పత్తి పథకాలకై 1800 కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, జులై 12

భారత ప్రభుత్వ నాలుగవ, ఐదవ, ఆరవ పంచవర్ష ప్రణాళికలలో కేటాయించబడే జల విద్యుత్పథకాల అభివృద్ధి వ్యయం 1800 కోట్ల వరకూ ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

ప్రణాళికాకాలాల ప్రకారం 1450 కోట్ల విలువగల సివిల్ వర్కుకూడా యీ పై మొత్తములో చేరిఉన్నాయి.

నాలుగో ప్రణాళికనుండి వచ్చే 15 సంవత్సరాలలో 22.74 మిలియన్ కిలోవాట్ల జల విద్యుత్తు, 13.86 మిలియన్ కిలోవాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ఆపథకాలున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. బొగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే 9.18 మిలియన్ కిలోవాట్లు, అణుశక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే 4.68 మిలియన్ కిలోవాట్ల విద్యుత్తుకూడా పై లెక్కలలో చేరి ఉన్నాయి.

నాలుగో ప్రణాళికాంతానికి లభించగల మొత్తము జల విద్యుచ్ఛక్తి 9 మిలియన్ కిలోవాట్లు దాటగలదని కూడా తెలుస్తున్నది. అసలు అంచనా వేయబడిన విద్యుదుత్పత్తి 41 మిలియన్ కిలోవాట్లలో ఇది 22 శాతము మాత్రమే.

జల విద్యుత్తు ఉత్పత్తిచేస్తూ బహుళార్థసాధకంగా నిర్వహింపబడే కొన్ని ప్రాజెక్టులు ఇవి:

నర్మదానదీలోయ జల విద్యుత్పథకముద్వారా 2 మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పత్తి, నాలుగు మిలియను ఎకరాల సేద్యము, ఒరిస్సా, మాచ్‌ఖండ్, బలియనేలా, తిక్కర్వారా, ఇంద్రావతి, బార్కోట్, ఫీంకుండ్ ప్రాజెక్టులద్వారా 4 మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పత్తి, 6.7 మిలియన్ ఎకరాల సేద్యము, బియాస్ - సట్లెజ్ పథకముద్వారా 0.8 మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పత్తి 4.8 మిలియను ఎకరాల సేద్యము; పోచంపాడు ప్రాజెక్టుద్వారా 0.06 మిలియను కిలోవాట్ల విద్యుత్తు 5.7 మిలియను ఎకరాల సేద్యము, రామగంగా ప్రాజెక్టుద్వారా 0.14 మిలియన్ కిలోవాట్ల విద్యుత్తు, 1.7 మిలియను ఎకరాల సేద్యము, ఎగువ గంగ పథకం ద్వారా ఒక మిలియన్ కిలోవాట్ల విద్యుత్తు, బ్రహ్మపుత్రానదిపై వరద నిరోధక పథకాలు 3 న్నర మిలియన్ కిలోవాట్ల విద్యుదుత్పాదక పథకాలు అమలు పరచవలసిన ఆవశ్యకతకూడా గుర్తించబడింది.

రెండోప్రణాళికా కాలానికి జలవిద్యుదుత్పత్తి అంచనా అవసరాలలో 5వ శాతము అనగా 1.08మిలియన్ కిలోవాట్ల వరకే లభించింది. మూడో ప్రణాళికలో ఈ విద్యుదుత్పత్తి 5.1 మిలియన్ కిలోవాట్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ఇది ఉత్పాదక శక్తిలో 12.4 శాతము మాత్రమే.

వరద బాధితులకు శాశ్వత పునరావాస కల్పనకై 16 ఎకరాల భూమి కొనుగోలు

హైద్రాబాదు, జులై 12

వరద నివారణ సహాయక సంఘం ని

సికింద్రాబాదు రైల్వే స్పెషల్ మెజిస్ట్రేట్

శ్రీ బి. వెంకటరత్నంకు పదోన్నతులు

హైదరాబాదు, జులై 12

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సర్వీసుకు తిరిగి మార్చబడి, సికింద్రాబాదు రైల్వే స్పెషల్ మెజిస్ట్రేట్‌గా నియమింపబడ్డ శ్రీ బి. వెంకటరత్నంకు జులై 15న హైదరాబాదు స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ ఆధ్వర్యమున ఘనమైన పదోన్నతులు యివ్వబడింది. పదోన్నతులు సమావేశంలో స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీ వై. సత్యనారాయణ చౌదరి ప్రసంగించుచు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ వెంకటరత్నం చూపిన దక్షతను వ్యక్తిగతముగ ప్రదర్శించి రుజువర్తనాన్ని ప్రశంసించారు.

పూర్వము భారతప్రభుత్వ హోం వ్యవహారాల శాఖ స్పెషల్ పోలీసు వ్యవస్థలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసిన శ్రీ బి. వెంకటరత్నం 8 సంవత్సరములనంతరము తిరిగి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు మార్పు చేయబడ్డారు. కేంద్రప్రభుత్వపు అవినీతి నిరోధకశాఖ చేపట్టిన ప్రాసిక్యూషన్ కేసులను సమర్థవంతముగ వివిధకోర్టులలో శ్రీ వెంకటరత్నం నిర్వహించారు.

శ్రీమనుభాయిషా బర్మా పర్యటన

మాస్కోనుండి తిరిగి వచ్చిన పిమ్మట

న్యూఢిల్లీ, జులై 12

కేంద్రప్రభుత్వ విదేశీ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మనుభాయిషా యీ నెలలో మాస్కోను డి తిరిగివచ్చిన తరువాత బర్మా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

ఇండియా-బర్మా వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేయడానికి బర్మా రావలసిందిగా బర్మా వాణిజ్యమంత్రి శ్రీమాను ఆహ్వానించి ఉన్నారు.

రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘం రిజిస్ట్రేషన్

హైదరాబాద్, జులై 12

రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘం పబ్లిక్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ అక్టు క్రింద 22 జూన్ నాడు నమోదు చేయబడిన సంఘము ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నతపాఠశాలలు, టీచర్స్ కళాశాలలలోని ఉపాధ్యాయుల ఏకైక ప్రాతినిధ్య సంస్థయేకాక, శాసనమండలిలో ప్రత్యేకి చబడిన రెండు స్థానాలను పొందినది. ఉస్మానియా విశ్వవిద్యాలయపు సెనెట్‌కు కూడ సంఘ ప్రతినిధి ఎన్నుకోబడ్డారు.

నౌకల రవాణా కేవుల పెంపుదలపై చర్చ

న్యూఢిల్లీ, జులై 12

నౌకల ద్వారా ఎగుమతి అయ్యే సరుకుల రవాణా కేవుల పరిశీలన సంఘమువారు జులై 10, 11 తేదీలలో ఇండియా- పాకిస్తాను - యునైటెడ్ కింగ్‌డం, ఐరోపాదేశాల మహాసభ ప్రతినిధులతో ఇక్కడ సమావేశము జరిపారు. శ్రీ వై. యన్. సుబ్బారావు యీ సంఘానికి అధ్యక్షులు.

భారత దేశమునుంచి ఎగుమతి అయ్యే సరుకులపై రవాణా కేవు నూటికి 15 వంతులు పెంచాలని ఆ మహాసభ చేసిన ప్రతిపాదనను పరిశీలించవల్సిందిగా భారత ప్రభుత్వము యీ సంఘాన్ని కోరింది. ఆ మహాసభ ప్రతినిధులు ఎగుమతి వ్యాపారులు, నౌకావ్యాపారులతో విడివిడిగా సంప్రదింపులు జరిపారు. ఈ సంఘము నివేదిక అందేవరకూ ప్రభుత్వము యీ విషయములో తన అభిప్రాయాన్ని ప్రకటించదు. ఈ సంఘమువారు జులై 15న తిరిగి మహాసభ ప్రతినిధులను కలుసుకుంటారు.

సుబాండ్రియోతో బౌల్స్ చర్చలు

జకర్తా, జులై 12

థాయిలాండ్‌లో అమెరికా రాయబారిగా నియమింపబడిన చెస్టర్ బౌల్స్ నిన్న ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాండ్రియోతో చర్చలు సాగించాడు.

బౌల్స్ మొన్నరాత్రి యిక్కడికి వచ్చాడు. నాల్గురోజులు జకార్తాలో గడిపి సోమవారంఢిల్లీలో తనపదవి స్వీకరించడానికి ఢిల్లీ చేరతాడు.

మాక్మిలన్‌తో రష్యా రాయబారి చర్చలు

లండన్, జులై 12

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నిన్న రష్యా రాయబారి ఎ. ఎ. సోలటటోవ్‌ను కలిసి సిపాయగంటసేపు చర్చించాడు. సోలటటోవ్ తానే కోరి బ్రిటిష్ ప్రధానిని కలిశాడని అధికారులు తెలుపుతున్నారు. ఇద్దరూ ఏమి చర్చించుకున్నదీ వెల్లడింపబడలేదు. రష్యాప్రధాని కృశ్చేవ్‌నుండి ఏమైనా సందేశం తేలేదనీ లేనిదీకూడా తెలియలేదు.

ఆర్జెంటీనా సీమర్ మునిగి 33 మంది మృతి

బ్యూనోస్ ఐర్సు, జులై 12

ఆర్జెంటీనా స్టీమరు ఒకటి నిన్న మునిగిపోయిన ప్రమాదంలో 33మంది చనిపోయారు.

స్త్రీలకు ప్రత్యేక హోం గార్డు దళం

విజయవాడలో త్వరలో ఏర్పాటుకాగల సూచన

విజయవాడ, జులై 12

విజయవాడలో స్త్రీలకు ప్రత్యేకముగా ఒక హోంగార్డు దళంఏర్పాటు చేయనున్నట్టు పట్టణ డి.ఎస్.పి, శ్రీ పి. జగన్మోహన్ తెలిపారు.

శ్రీ పి. జగన్మోహన్ పార్వతీపురములో శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన రెండవజట్టు సభ్యులకు సర్టిఫికెట్లు బహూకరించే సందర్భంగా ఇటీవలజరిగిన సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి జగన్మోహన్ సర్టిఫికెట్లు పంచారు.

శ్రీ బి.ఎస్. రాజు ప్రసంగించారు. డాక్టర్ పి. రామకృష్ణారావు నివేదిక సమర్పించారు.

శ్రీ పి. భోజారావు అభినందనలు తెలిపారు.

పంచదార కొర?

విజయవాడలో ఏ దుకాణములో చూసినా పంచదారస్టాకులేదు అంటున్నారు. గత శనివారమునాడు 12 దుకాణాలకు 36 బస్తాలు కేటాయించి అధికారులు అప్పటికప్పుడు అమ్మించారు. అంతకుముందు 1వ తేదీనవివిధ దుకాణాలకు సప్లయి చేసిన సరుకును వ్యాపారస్తులు 2వ తేదినసే అమ్మివేశామంటున్నారు.

అధికారులు 15వ తేదీ దాకా "కోటాలు" విడుదల చేయమని చెప్పినట్లువ్యాపారస్తులు చెప్పున్నారు.సరుకు ఒకటి రెండురోజులలో విడుదలచేయకపోతే తమ ఖాతాదారులను సంతృప్తిపరచలేమనీ, చాలా మంది పౌరులకు పంచదార లేకుండా పోతుందని, వ్యాపారస్తులు చెప్పుతున్నారు.

ఇది ఇలా వుండగా బెల్లంకూడా దొరకడం కష్టం అవుతున్నది. కిలో 2 రూపాయలు పైచిలుకు ధరపలుకుతున్నది.

ప్రతిపక్ష భీమా పథకము

పురపాలకశాఖా మాత్యులయిన శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు, విజయవాడ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె.జె. గుప్త మెమోరాండము సమర్పించిరి.

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను యు.డి.సి.ల స్థాయికి పెంచవలెననియు, ప్రతిపక్ష భీమా పథకమును మున్సిపల్ వుద్యోగులకు వర్తింప చేయవలెననియూ, గవర్నమెంటు విద్యుచ్ఛక్తిశాఖ నుంచి మున్సిపాల్టీలోకి వచ్చు గుమాస్తాల స్థానే, మున్సిపాల్టీలోనుంచి గుమాస్తాలను తీసుకొనేటట్లు ఆర్డర్సు మంజూరు చేయవలసిందిగా కోరిరి.

మంత్రిగారు సావధానముగావిని, యీ విషయములను పరిశీలిస్తామని చెప్పిరి.

జాతీయ రక్షణ నిధికి మణియార్డర్లు

రూ. 2.2 కోట్లకు పైగా సేకరణ

న్యూఢిల్లీ, జులై 12

క్రిందటేడు నవంబరులో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించబడినప్పటి నుంచి జాతీయ రక్షణ నిధికి మనియార్డర్ల ద్వారా చాలా డబ్బును పంపటం జరిగింది. 1962 నవంబరు నుంచి 1963 మే లోగా ప్రజలు 2.17,953 మణియార్డర్లను పంపారని లెక్కలను బట్టి తెలుస్తున్నది. ఈ విధముగా మణియార్డర్ల ద్వారా పంపబడిన డబ్బు రూ. 2,22,47,431 వుంది.

1962 నవంబరులో అన్నింటికీ ఎక్కువ మణియార్డర్లు, అంటే 1,76,794 మణియార్డర్లు పంపబడ్డాయి. ఆనెలలో పంపబడినమొత్తం డబ్బుగూడా-యిది రూ. 98,35,854 వుంది-అన్నింటికీ అధికం. జాతీయ రక్షణ నిధికి తంతి, తపాలాశాఖ వీజీ5 సర్కిల్ నుంచి ఎక్కువ మణియార్డర్లు పంపబడినాయి. ఈ విషయములో సెంట్రల్ సర్కిల్‌కు, బాంబే సర్కిల్‌కు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు లభిస్తాయి. రక్షణ నిధికిపంపే డబ్బుకు మణియార్డర్ కమీషన్ తీసుకోరు.

ఈక్వెడార్‌లో సైనిక విప్లవం

గయాక్విల్ (ఈక్వెడార్), జులై 12

క్విటోలో సైనికవిప్లవం సంభవించి ప్రెసిడెంట్ కార్లోస్ జూలియో ఆరోసమెనా పదవీచ్యుతుడయ్యాడు. సైనిక పాలకమండలి ఏర్పాటైంది.

విప్లవం జరిగి అధ్యక్షభవనం ముట్టడించబడినప్పుడు డా॥ అరిగా మెనా ఆతని మంత్రిమండలి భవనంలోనే ఉంది. తర్వాత వారంతా భవనము విడిచి వెళ్ళిపోయారని రేడియో ప్రసారము ద్వారా తెలుపబడింది.

డా॥ అరిసామెనా (48 సంవత్సరాల వయస్సుగల న్యాయవాది) 1961 నవంబరులో సైనికశాఖపై వైమానికశాఖ జరిపిన విప్లవానంతరం అధ్యక్షపదవికి వచ్చాడు, కాని ఆతడు త్రాగుబోతు కావడంవల్ల రాజ్యపరిపాలనము తా మామపజాలే నిర్వహించాయనవచ్చు.

ఈక్వెడార్ దేశం లాటిన్ అమెరికా పసిఫిక్ తీరంలో కొలంబియా, పెరూల మధ్య ఉ 1830లో స్వతంత్రరిపబ్లిక్‌గా అవతరించేవరకూ ఈక్వెడార్ కొలంబియాలో ఒక రాష్ట్రంగా ఉండేది. 1945 లో ఏర్పాటైన రాజ్యాంగము ప్రకారం అధ్యక్షుడు నాగ్గేళ్ళపాటు అధికారంలో ఉంటాడు.

విప్లవానంతరం ఈక్వెడార్ అంతటా సైనికశాసనం అమలు పరచబడింది.

గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి ఈక్వెడార్ ప్రభుత్వం సైనికాధికారుల వశమైంది.



హైదరాబాద్-ఎ

ఆదివారం జులై 14

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ, 6 40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 వి. ఆర్. ఖేడ్‌కర్: ఖయాల్, 8-00ఆం-వా, 8-15దేశభక్తి పాటలు: ఎమ్. చిత్తరంజన్ బృందము, 8-30 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకుపాటలు (ఉర్దూ), 9-00బచ్చోంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30చిత్రజగత్, 1-00రంగవల్లి స్త్రీల కార్యక్రమము మీ కొరకు, పాట వీరిని కలుసుకుంటా: ఆగ్లభక్తి నర్సు పిలుస్తోంది నారీలోకము ఇష్టాగోష్ఠి మంగళం,1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగమ సంగీత్, 2-10ఉ-వా, 2-20 బాలవిహార్: పిల్లల కార్యక్రమము పిలుపుపాట లోకజ్ఞానము — చదువు రూపకము బాలవాడి ఉడతాభక్తి పాట నేర్చుకో ఇటి, అటి, 3-00 విజయవాడ వలె, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి నగర క్షేమ తలకు, 7-00 తె-వా, 7-15 మెహఫిల్ - ఇ- షేర్ స్వీయకవిత (ఉర్దూ), 7-30 ప్రసంగం (ఉర్దూ), 7-45 హైదరాబాద్ బి వలె, 8-00చిత్రసీమ, 8-30 ఢిల్లీనుండి 8లే, 8-45 వి. ఆర్. ఖేడ్‌కర్: ఖయాల్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి 8లే, 9-45 హైదరాబాద్ ఓ వలె, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-30 గోసేవకు షేకుహుస్సేన్ సాహెబ్ నాదస్వరం, 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 టి. చౌడయ్య: వయొలిన్, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-0 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: నిలయవిద్యార్థులు, 7-45 వైనా-నిన్న నేడు హాంగ్‌కాంగ్ కృష్ణ తసింగు ఆంగ్లి ప్రసంగమునకు తెలుగు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఇండియా - చైనా భూతం, 9-25 విరామ సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 గాత్ర సంగీతం: నిలయ విద్యార్థులు, 10-00 గోసేవకు షేకు

సూరత్‌గఢ్ వ్యవసాయ క్షేత్రంలో పశుపోషణా విభాగం

యేర్పాటు

న్యూఢిల్లీ, జులై 12

రాజస్థాన్‌లో సూరత్‌గఢ్‌లోని కేంద్ర యాంత్రిక వ్యవసాయ క్షేత్రములో అతిరకాలంలోనే పశుపోషణ యూనిట్ ఒకదాన్ని యేర్పాటుచేయగలరు. ఆరంభంలో ఈ యూనిట్‌లో ఒక వంద ఫ్రీషియన్ ఆవులు, 200 పశు గొర్రెలు 15000 తెల్ల లెగ్‌హారన్ కోళ్ళు వుంటాయి. అవసరాన్నిబట్టి ఆ తర్వాత సామాన్యంగా ఉపయోగపడే పశువులు, పక్షులనుగూడా దీనిలో చేర్చగలరు.

పశుపోషణా యూనిట్‌ను యేర్పాటు చేయటంవల్ల మూడు విధాల లాభముంది. మొదటిది, ఎక్కువగా అవసరమైన ఉన్ని, మాంసము, గుడ్లు, పాలఉత్పత్తి దీనివలన పెరుగగలదు; రెండవది, ఈ వ్యవసాయ క్షేత్రంలో తయారయ్యేగోధుమగడ్డి, పంచదార చెరుకు మొదలు పచ్చిగడ్డి మొదలైన వాటిని ఉపయోగకరంగా వినియోగించటం జరగగలదు; మూడవది, ఈ పశుపోషణా కేంద్రంలో లభ్యపడే పేడతో భూమిని సారవంతమైందిగా చేయవచ్చును.

పశువులు, గొర్రెలు, కోళ్ళ ఆరోగ్యవిషయంలో శ్రద్ధ తీసుకోటానికి తగు యేర్పాట్లును చేస్తారు. రాష్ట్రప్రభుత్వాలకు జాతి పశువులను, గొర్రెలను, కోళ్ళను సప్లయ్ చేయగలరు.

మెట్‌పల్లి సమితిలో వాలంటీర్ల కృషి

మెట్‌పల్లి, జులై 12

కరీంనగరు జిల్లాలోని మెట్‌పల్లి పంచాయతీ సమితి బ్లాకుకుచెందిన గ్రామీణ వలంటీరు దళం, రక్షణ బ్యాంకు వాలంటీర్లు 68 మంది ఆరు రోజులపాటు పనిచేసి, వెయ్యి రూపాయలు విలువచేసే రోడ్డును నిర్మించారు. మరో 120 మంది వాలంటీర్లు బండలింగంపూరులో మొరం రోడ్డు చేశారు. ఈ పని విలువ 1800 రూపాయలు ఉంటుంది.

మరో 19 మంది వాలంటీర్లు ఇల్యాపూరు గ్రామంలో ఆరు రోజులపాటు పనిచేసి ఆరువందలరూపాయలు విలువ చేసే ఒక మంచినీటి బావిని త్రవ్వారు.

రష్యాకు భారత మల్లులు

న్యూఢిల్లీ, జులై 12

భారతీయ పహిల్వానుల బృందం ఒకటి, న్యూఢిల్లీ నుండి జులై 6న సోవియట్ దేశానికి పర్యటనార్థము వెళ్ళింది. సోవియట్-భారత సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమాన్ని అనుసరించి జరుగుతున్న ఈ బృంద పర్యటనలో భారతీయ మల్లక్రీడా కారుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. మోతీరామ్ ఈదడానికి ఆధ్వర్యము వహిస్తున్నారు.

హవాన్సన్ సాహెబ్: నాదస్వరం 10-30 హైదరాబాద్ ఎవలె, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: అన్నమాచార్య కృతులు, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 సంగీతశిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము, 7-45 త్యాగరాజ కృతిసమర్పణం: ఎస్. పినాకపాణి, 8-00ఆం-వా, 8-15దేశభక్తి గేయాలు, 8-30పాలవెల్లి పిల్లల కార్యక్రమంపాపల్లారా రారండి అవ్వ సాహసము నాటిక ధగధగ మెరసే పాట చిలక పలకుల ఇకచాలు, 9-00 ప్రసార సమాప్తి.

12-30 మన్నార్ గుడి సావిత్రి అమ్మాళ్ గోటువాద్యం, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 కానిస్టేబుల్ కూతురు రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం తొలకరిరూపకము, ప్రకటనలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 చిలకలపూడి వెంకటేశ్వరశర్మ, 8-30 ఢిల్లీనుండి 8లే, 8-40 ఫిల్మ్ సంగీతము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా-చైనా సంభాషణం, 9-30 నేటివిశేషం, 9-45లలిత సంగీతం: వి.సరస్వతి, 10 00మన్నారుగుడిసావిత్రిఅమ్మాళ్: గోటువాద్యము, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదులో అమెరికన్ సంస్కృతి సప్తాహం

సంస్కృతి కేంద్రభవనాలకు రాష్ట్రగవర్నర్ శంకుస్థాపన కూడా

హైదరాబాద్, జులై 12

హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ, అమెరికా సమాచార కార్యాలయంకలిసి ఏర్పాటు చేస్తున్న అమెరికన్ సంస్కృతి సప్తాహానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీ ఎస్. ఎ. శ్రీ నగేశ్ జులై 19 శుక్రవారం సాయంత్రం ప్రారంభోత్సవం జరుపుతారు. వైస్ ఛాన్సలర్ డా॥ డి. ఎస్.రెడ్డి అతిథివర్గంగా పాల్గొంటారు.

మద్రాసులోని అమెరికన్ కాన్సుల్ జనరల్ డా॥ ఆల్బర్టు బి. ఫ్రాంక్లిన్ ఉస్మానియాలో కొత్తగా నెలకొల్పిన అమెరికన్ అధ్యయనశాఖకు 2000 గ్రంథాలను బహూకరిస్తారు. యు.ఎస్.ఐ.ఎస్. (మద్రాసు) డైరెక్టర్ అబ్రహాం ఎం.సర్కిన్ కూడా ఈ ఉత్సవంలో పాల్గొంటారు.

ఈ సప్తాహం 19నుంచి 26 వరకు జరుగుతుంది. "స్పేస్‌మోబిల్" ప్రదర్శన, నిరూపక ఉపన్యాసాలు, కాలిఫోర్నియా యూనివర్సిటీ ఫ్రాన్స్‌పంజలిస్ శాఖాలకు ప్రాజెక్టు ఇండియా విద్యార్థి బృందంరాక. జర్నలిజం సెమినార్, అమెరికన్ యూనివర్సిటీలలో చదువులకు వెళ్లబోతున్న స్థానిక విద్యార్థులకు అమెరికాలోపరిస్థితులను పరిచయంచేసే కార్యక్రమం ఈ సప్తాహంలో కొన్నిముఖ్యాంశాలు. ఇరాకా, ఉపన్యాసాలు, చలనచిత్రాలు, ఎగ్జిబిట్లు వగైరా నగరంలోని వివిధ కళాశాలల్లో ఈ సప్తాహ సందర్భంలో ఏర్పాటుచేస్తారు.

హైదరాబాదు (సైఫాబాద్) లో నిర్మాణంజరుగుతున్న అమెరికన్ సంస్కృతి కేంద్రం (అమెరికా సమాచార గ్రంథాలయం) నూతన భవనాలకు గవర్నర్ శ్రీ నగేశ్ అదేరోజు సాయంత్రం 5-30 గంటలకు శంకుస్థాపనోత్సవం కూడా చేస్తారు.

విద్యార్థులకు, శాస్త్రజ్ఞులకు వ్యోమ విజ్ఞానశాస్త్రపరిచయం కల్గించే తలపుతో అమెరికన్ అంతరిక్షశాస్త్ర సంస్థ (నాసా) రూపొందించిన సంచార వ్యోమ విజ్ఞానశాస్త్రప్రదర్శనం జులై 19,20 తేదీలలో చూపబడుతుంది.

ప్రాజెక్టు ఇండియా విద్యార్థులు 8 మంది సోమవారం(జులై 22)నాడు ఎం.బి, సైన్సుకాలేజీ సందర్శిస్తారు. మంగళవారంనాడు వీరు వివేకవర్ధనీ కళాశాల, బుధవారంనాడు నిజామ్ కళాశాల. గురువారం నాడు యూనివర్సిటీ స్త్రీల కళాశాల చూస్తారు.

జర్నలిజం సెమినార్ సోమవారం జులై 22నుంచి రెండురోజులు ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖ అధిపతిప్రొఫెసర్ ఎస్. ఎ. గోవింధరాజన్ అధ్యక్షతను జరుగుతుంది. అమెరికా వెళ్ళేస్థానిక విద్యార్థులకు పరిచయ కార్యక్రమం గురు, శుక్రవారాలలో వైస్ ఛాన్సలర్ సి. ఏ. లో జరుగుతుంది.

అమెరికన్ విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలను చూపే కొమ్ముల ఎగ్జిబిషన్, సాలార్‌జంగ్ మ్యూజియంందర్శనం, పుస్తకాల ప్రదర్శనం ఒకటి నిజామ్ కళాశాలలోనూ ఏర్పాటు చేస్తారు.

4వ సంయుక్త వారం

రేఖా చిత్రాస్:

కోబ్రా గర్ల్

(ఈస్టుమన్ కలర్)

తా. రాగిణి, మహిపాల్, తివారి, ఉల్లాస్, మారుతి, సుందర్, పోనీమోతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: ఎస్. ఎన్ త్రిపాఠి.

ప్యాలెస్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ

టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 2 ఎమ్. డబ్ల్యు. ఎస్. పద్మా హైదరాబాద్‌వారు 30-7-1968 సా॥ 4-0 గం. వరకు అందునట్లు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	వివరములు	అంచనా విలువ	ధరావతు	కంట్రాక్టు వ్యవధి	టెండర్ మొత్తం వెల	పూర్తి చేయవలసిన గడువు
1.	2.	3	4	5	6	7
1)	సి. హెచ్. 1056 నుండి 1108-80 21 మైలు) 36" డయామీటర్ పి. ఎస్. సి. పైప్ లైన్‌కు బ్రాంచస్ యొక్క త్రవ్వకము.	రు. 40,000	రు. 1,000	K-2	రు. న.పై 5-10	ప్రదేశము స్వాధీనపరచిన తేదీ నుండి 3 నెలలు
2)	సి. హెచ్. 1161-60 నుండి 1214-40 మైలు 23). 36" పి. ఎస్. సి. పైప్ లైన్ బ్రాంచస్ త్రవ్వకం	29,500	720	,,	5-10	,,
3)	(ఎ) సి. హెచ్. 1372-80 నుండి 1380 వరకు 45" డయామీటర్ సి. ఐ. పైప్ లైనుకు (బి) సి. హెచ్. 1380 నుండి 1407 కు 45" డయామీటర్ పి.ఎస్.సి. పైప్ లైన్ సి) సి. హెచ్. 1407 నుండి 1425-60 (మైలు 27,వరకు 45" సి. ఐ. పైప్ లైనుకు బ్రాంచస్ త్రవ్వకం.	53,900	1425	,,	10-20	,,
4)	సి. హెచ్. 1668-70 నుండి 1689-60 వరకు 32 యొక్క పార్లు) 42" పి. ఎస్. సి. కి బ్రాంచస్ త్రవ్వకం.	14,000	850	,,	5-10	,,

నోటు: షెడ్యూలు వివరమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. పి. డబ్ల్యు. డి. సి. డి. నెం. 2 ఎమ్. డబ్ల్యు. ఎస్. ఎస్. హిమాయత్‌నగర్, హోర్డింగ్ బాగ్‌నందు 22-7-1968నుండి 27-7-1968 వరకు ఆఫీసు పనివేళలలో డివిజన్ కార్యాలయమునుండి కొనుక్కోవచ్చును. అంచనా పరిమాణపు డ్రాయింగ్ వివరములు ఆఫీసు పనివేళలలో డివిజన్ కార్యాలయంలో చూచుకోవచ్చును.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

పి. డబ్ల్యు. డి. కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 2

మంజీరావాటర్ సప్లయి స్కీమ్

హైదరాబాద్.

16వ వారం

బసంత్ హైదరాబాద్ సెలక్ట్ బ్రోలరామ్

లవకుశ

నుళ్ళ కలిదిల్లు

సిద్ధయ్య • నియంరావు • ఎకేంకరరెడ్డి

ప్రతిరోజు 3 ఆటలు 2.గం. 6.గం 9.45గం

ఆఖరి వారం

నటరాజ్ - సికింద్రాబాద్

సోమవారం నుండి గురువారం వరకు మ్యాట్నీలు.

10వ వారం!

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుఖాఖోటె, ఓంప్రకాశ్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీత: రవి.

రాయల్ - హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

హైదరాబాద్ ప్రముఖ నవాబులచే సేకరించబడిన అమూల్య వస్తువులు.

ఆబిడ్ రోడ్‌లోని మూసా బిల్డింగ్‌నందు

రేపు ఆదివారం ఉ: 11-0 గం:

వేలం వేయబడును

మాన్యుల్ గడియారం, క్యూరియోస్ పూర్వపు చైనా, ఇంగ్లీషు కార్పెట్, కట్లరీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్, పాలరాయి, కంచు విగ్రహములు, పాండిలరీలు, బ్యాన్డ్‌స్టాండ్లు, తివాచీలు, డ్రయరీలు, రిఫ్రిజిరేటర్, పలువురు ప్రశిష్టమైన గడియారం, అపురూపమైన అలంకరణ వస్తువులు కలవు.

శని, 13 తేదీలు శనిళ

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్.

జాంగిని మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్.

ఫోన్: 41949.

నేడు, రేపు ఉ॥ 11-0 గం॥

అంజలి- సికింద్రాబాద్‌లో

ప్రత్యేక ఆటలు:

విజయా వారి

పాతాళభైరవి

(తెలుగు) (కొత్త ప్రింటు)

తా॥ ఎన్.టి. రామారావు, మాలతి, రేలంగి.

ప్రదర్శన సమయం: మ॥ 2-50, 1-80, 1-20, 0-60 మ. పై.

10వ సంయుక్త వారం!

ఆహ్వానాలు - అవమానాలు.

నేడే చూడండి

అనురూపా వారి: "అనురాగం"

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి గిరిజ.

సాగర్-హైద్రాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణీ విడుదల.

6వ సంయుక్త వారం

మధు విల్మ్స్:

కొడుకులు కోడళ్ళు

రాహత్ అంజలి

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

రీగల్- హైద్రాబాద్

ఆటలు. 3-0, 6-30. 9-30.

—నవయుగ.

8వ సంయుక్త వారం!

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీవారి

ఆప్తమిత్రులు

కమల్- హైద్రాబాద్

అలంకార్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మార్కండేయ- వరంగల్.

—ఈస్టిండియా విడుదల.

అస్సాంలో నదులపొంగు

గౌహతి, జులై 11

ఎగువ అస్సాంలో భారీ వర్షాలు పడినందువల్ల అస్సాం రాష్ట్రంలోని నదులు పొంగుతున్నాయి.

బాణపు వాసనలు

మెసర్స్ కలసూర్యనారాయణ స్పిన్నింగ్ మిల్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జులై 12

(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100కిలోగ్రాములు)

వాలాకులుబియ్యం	54-00 56-50
గుజ్జులు	58-00 60-00
19 నెంబర్లు	52-00 56-00
దొడ్డబియ్యం	49-00 51-00
బసంగి	50-00 52-00
నావకరాములు	56-00 59-00
బంగారుతీగెలు	67-00 69-00
గొట్టెబియ్యం	44-00 48-00
24 నెంబర్లు	68-00 69-00
ఎస్.కె.కె. బియ్యం	66-00 68-00
కొత్తసాంబర్లు	69-00 74-00
పాతసాంబర్లు	68-00 77-00
తునుకబియ్యం	59-00 60-00
వచ్చన్నలు	88-00 96-75
దట్టిజొన్నలు	81-00 87-00
తెల్లజొన్నలు	41-00 47-00
పసుపు	140-00 144-00
కందులుపెద్దవి	60-00 66-75
కందులుచిన్నవి	50-00 59-00
మినుములు	55-00 62-00
సెనగలు	48-00 49-00
పెసలు	35-00 44-25
ఉలవలు	80-50 81-50
తెల్లం	90-00 100-00
మిరపకాయలు	220-00 290-00
చింతపండు	45-00 60-00
వుల్లిగడ్డ	19-00 26-00
యెల్లిగడ్డ	80-00 95-00
తెల్లనువ్వులు	90-00 102-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	45-00 48-00
ఇలాచిపల్కు పెద్దది	104-00 107-00
ఇలాచిపల్కు సం॥కి	70-00 83-00
బన్సిగోధుమలు	51-00 64-00
శర్బతిగోధుమలు	50-00 57-00
కందిపప్పు పెద్దది	81-00 89-00
కందిపప్పు చిన్నది	77-00 82-00
సెనగపప్పు	55-00 60-00
మినుపపప్పు	97-00 98-50
పెసరపప్పు	59-00 62-00
పల్కు నూనె 10కిలో	18-00
కల్నిపిండి	
అనుములు	
ప్రత్తిగింజలు	36-00 38-00

పంపాబాదు కోళ్ళ పెంపకం దార్ల సొసయిటీ కార్యాలయం

హైదరాబాద్, జులై 12

హైదరాబాదు జిల్లాలోని రాజేంద్ర నగర్ బ్లాకు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ పరమయ్య నిన్న ఇకుడ గౌలిగూడాలో పంపాబాదు కోళ్ళ పెంపకందార్ల సొసయిటీ విక్రయ కార్యాలయానికి ప్రారంభోత్సవము చేశారు. ఈ ఉత్సవానికి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అధికారులు, ఇతర వ్యాపారస్థులు హాజరయినారు.

లేఖాపత్రం

మూడేళ్ళకైనా జవాబివ్వని కలెక్టరాఫీసు

అయ్యా!

నేను 8-10-1960 న హైదరాబాదు జిల్లా కలెక్టరుగారికి రాజకీయ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వము సహాయము చేయుటకు సంబంధించిన ఉత్తర్వుల ననుసరించి దరఖాస్తు ఇచ్చితిని. సుమారు మూడు సంవత్సరములైనను నాకు కలెక్టరు కార్యాలయం నుండి ప్రత్యుత్తరము రాలేదు. రజాకార్ల హత్యకు నా భర్త గురిఅయినారు. కుటుంబమును పోషింపలేని స్థితిలో నాకు భూ సహాయము కలుగజేయవలసిదని వెస్టు డివిజన్ తాశీల్దారుగారికి గూడా దరఖాస్తు ఇచ్చితిని. కాని తాశీల్దారుగారు ఇంతమట్టుకు ఏమీ సహాయం చేయకపోవుటకు విచారించుచున్నాను. గోపన్నపల్లి గ్రామములో సర్వేనంబర్లు 86, 87 గల భూమి నిప్పించుమని తాశీల్దారుగారికి మనవి చేసినారు. కాని ఇంతవరకు ప్రత్యుత్తరమేలేదు. రాష్ట్ర ప్రభుత్వము నా ప్రార్థనను ఆలకించి చట్టము ప్రకారము రాజకీయ బాధితులకు నిర్ణయింపబడిన భూ సౌకర్యం కలిగించి మాకుటుంబ అసహాయ స్థితిని తొలగింపగోరుతున్నారు. నాకు ఇచ్చే పింఛను గూడా ప్రభుత్వము నుండి వచ్చుటలేదు.

ఇట్లు
వెంకట లక్ష్మమ్మ నిశాని
తెలంగాణా రాజకీయ బాధితురాలు
1-5-37 ముషీరాబాద్,
హైదరాబాదు-20

ఫ్లాష్ పబ్లికేషన్ కేసువిచారణ: అహమ్మద్ మొహిద్దీన్ క్రాసు పరీక్ష

హైదరాబాద్, జులై 12

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసులో రెండవ నిందితుడుగా పేర్కొనబడుతున్న అహమ్మద్ మొహిద్దీన్ నిన్న జరిగిన క్రాస్ పరీక్షలో ప్రధాన నిందితుడు అయిన ఇ. వి. పద్మనాభన్‌ను మున్సిపల్ ఎన్నికలలో తాను ఎప్పుడూ బలపరచలేదని నిన్న నగర ఆరవ మెజిస్ట్రేట్ శ్రీ రామనారాయణరెడ్డి ఎదుట చెప్పారు.

పద్మనాభన్ రివాల్వరు లైసెన్సు కోసం దరఖాస్తు పెట్టుకొన్న విషయం తనకేమీ తెలియదని ఆయన తెలిపారు.

పోలీసు చర్యకు పూర్వం తాను ఉర్దూలో ఒక క్రీడల పత్రికకు సంపాదకత్వం వహించానని, మొహిద్దీన్ తెలిపారు.

ప్రారంభోత్సవ ప్రకటన

డ-బూ-ర్

షోరూమ్ - కమ్ - ఆఫీసు
4-4-13 సుల్తాన్‌బజార్ - హైదరాబాద్
డబూర్ (డా॥ కె.ఎస్. బర్మన్) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా
ఆయుర్వేదిక్ మరియు ప్రఖ్యాత మందులు మరియు టాయిలెట్ వస్తువుల తయారీలో ప్రసిద్ధ నిపుణులు

14-7-1963 ఆదివారం ఉ॥ 11 గం.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి
డా॥ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య గారిచే
ప్రారంభోత్సవం జరుపబడును.

ఆంధ్రప్రదేశ్‌కు ఎంప్లాయిమెంట్ ఇందర్‌చంద్ పి. ఐ. ఏజన్సీస్ హైదరాబాద్‌వారు సోల్ ఏజంట్లు.

8 వ సంయుక్త వారం!

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు
(తెలుగు)

తా: కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.
దర్శకత్వం: తాపీచాణక్య.

దీపక్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా- వరంగల్.

—చిత్రలోక్ విడుదల.

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఈ నెల 10వతేదీన సింగరేణి కాలరీస్‌లో ఐదవగనిని చూచారు.

ప్రథమాంధ్ర మహాసభ వేదిక జోగిపేట గ్రంథాలయదుస్థితి

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, జులై 12

జోగిపేట పట్టణములో శ్రీ జోగినాథ ప్రభుత్వ గ్రంథాలయము శ్రీ సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రథమాంధ్ర మహాసభ ద్వారా సాధించబడిన రాజకీయ చైతన్యమునకు గ్రంథాలయోద్యమమునకు వేదికగా నిలసి చరిత్రాత్మక గ్రంథాలయము ఈ గ్రంథాలయము 1959లో లోకల్ లైబ్రరీ అథారిటీవారిచే గయికొనబడి పునరుద్ధరింపబడి పలువిధముల విజ్ఞాన వికాసములకు సహాయ పడుచున్నది.

కాని ఇందుపాఠకులకు తగుసౌకర్యములు లేవు. వేసవిలో అవసరమయిన పంఖాలు లేకపోవడమటుంచి గ్రంథాలయమునకు అత్యవసరమయిన గడియారమే లేదు. ఇంతవరకు భవన నిర్మాణము జరుగనందున అదే ప్రాచీన భవనములో గ్రంథాలయం యున్నందున భవనమునకు పై కప్పు జాగులేనందున మరమ్మత్ చేయనందున స్వల్ప వర్షము వచ్చినా పలుకొట్టు నీరులోనికి కారుస్తుంటది. భారీ వర్షము సరిగానే కూర్చుండుటకు స్థలమేమీ ఉండదు. పైగా పుస్తకాలు గూడా తడిసి చెడిపోయేట్లున్నవి. అధికారు లగు ప్రత్యవహించనిచో కొన్ని దినములకే భవనము కూలిపోయే ప్రమాదం లేకపోలేదని తెలుస్తున్నది.

వాగులోపడి శ్రీ దుర్మరణం

అంగోలు తాలూకా శంకరంపేట గ్రామములో పద్మమ్మ అను పద్మశాలి శ్రీ (22 సంవత్సరాలు) సమీపములోనున్న వాగులో యీ నెల 9వ తేదీన బట్టలు వుతుకుటకువెళ్ళికాలు జారిపడి ప్రాణాలుకోల్పోయినట్లుతెలుస్తున్నది

అల్లాదుర్గం పోలీసు పంచనామా జరిపి జోగిపేట వైద్యశాలలో పోస్టుమార్టం జరిపించినారు.

గ్రామ వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికలు

న్యూఢిల్లీ, జులై 12

గ్రామ వ్యవసాయ ఉత్పత్తుల పథకాలను పటిష్ఠం చేసే చర్యలు జులై 28 నుంచి యిక్కడ జరిగే సమాజ వికాస పంచాయతీ రాజ్య వ్యవహారాల వార్షిక మహాసభలో చర్చకు రాగలవు.

ఆ పథకాలు చురుకుగా సమర్థవంతంగా అమలుజరగాలంటే స్థానిక ప్రజలు, పంచాయతీలు, సహకార సంఘాలు ఒకవైపు, విస్తరణ సర్వీసులు రెండవ వైపు సమష్టిగా కృషి చేయాలి. కొన్ని రాష్ట్రాలలో ప్లానింగు గ్రామ స్థాయి కార్యకర్తలకు అప్పగిస్తున్నారు. పంచాయతీ నాను మాత్రము ఆమోదాన్ని మాత్రం యిస్తుంది. ఇదొక్కటే ప్రణాళిక కాగితము మీద వుండిపోయే ప్రమాదం వుంది. గ్రామ ఉత్పత్తి ప్రణాళికను పంచాయతీ తమ వ్యవసాయ ఉత్పత్తుల ఉపసంఘాల ద్వారా రూపొందించాలి. ఈ సందర్భంలో గ్రామ సహకార సంఘం, గ్రామ స్థాయి కార్యకర్తలు, విస్తరణ శాఖ ఉద్యోగుల సహకారం తీసుకోవచ్చు.

సహకార సంస్థలు ప్లానింగు కార్యక్రమంలో పాల్గొన్నందువల్ల సహకార పరపతి ప్రణాళికక్రింద ఉత్పత్తి అవసరాలకు సంబంధం ఏర్పడగలదు. సమగ్రమైన ప్రణాళికను రూపొందిస్తే రాష్ట్ర ప్రణాళికకు లోబడి అదిజిల్లాకు, జిల్లా ప్రణాళికలకు ప్రాతిపదిక కాగలదు. సాధించిన అభ్యుదయాన్ని వ్యవసాయ ఉత్పత్తుల ఉపసంఘం అడపాదడపా సమీక్షించవచ్చును.

జవాన్‌ల కుటుంబాలకై అమెరికన్ సార్జంట్ విరాళం

న్యూఢిల్లీ, జులై 12

నేపా, లద్దాఖ్ ప్రాంతాల్లో అసువులు బాసిన భారత సైనికుల కుటుంబాల సంక్షేమానికై వెయ్యి అమెరికన్ డాలర్లను 55 సంవత్సరాల అమెరికన్ సార్జెంట్ స్టీవ్ బెరో విరాళము ఇచ్చాడు.

సార్జంట్ తరపున అమెరికా రాయబారి జె. కె. గాల్‌బ్రైత్ భారత సైనిక శాఖ డిప్యూటీ అడ్జుటెంట్ జనరల్ మేజర్ జనరల్ ఎ. ఎస్. నరవానేకు చెక్కు అందజేశాడు.

మాజీ సైనికుని విరాళం

కాకినాడలోని మిలిటరీ పెన్షనర్ శ్రీ బి. ఎం. గనిసెట్టి జాతీయరక్షణ నిధికై రు. 475 లు ఇచ్చారు. ఆయన తన పింఛను ద్వారా రెండేళ్ల నుండి రు. 675 లు పొందు ఉన్నారు. శ్రీ గనిసెట్టి తన విరాళాన్ని జిల్లా ట్రెజరీ ఆఫీసర్‌కు అందజేశారు.

నాగార్జున సాగర్ సాంకేతిక శిక్షణ కేంద్రం

అభ్యర్థులకు సర్టిఫికేట్లు ప్రదానం

నల్లగొండ, జులై 12

నాగార్జున సాగర్ ప్రాజెక్టువద్దగల సాంకేతిక శిక్షణ కేంద్ర వార్షికోత్సవానికి నీటి పారుదలశాఖా మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు ఈ శిక్షణ కేంద్రపు ఏడవ జట్టులోని 37 మంది అభ్యర్థులకు "ప్రావీణ్య సనద్"లను మంత్రి అందచేశారు. ఈ అభ్యర్థులకు సాంకేతిక శిక్షణ గరపబడినది. మంత్రి అభ్యర్థులను అభినందిస్తూ, దేశ ఆర్థికాభివృద్ధికి కృషి సలపాలని ఉద్బోధించారు.

కేంద్ర నీటి, విద్యుచ్ఛక్తి కమీషన్ సభ్యుడు శ్రీ ఎల్. వెంకట్రామ అతిథులకు స్వాగతం చెప్పుతూ వివిధ నదీలోయ ప్రాజెక్టులకు శిక్షణ పొందిన సిబ్బంది అవశ్యకత ఎంతో ఉందని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఒక్క రామగంగ ప్రాజెక్టుకు వచ్చే కొద్ది సంవత్సరాలలో రెండువేలమంది ఆపరేటర్లు, మెకానిక్కులు అవసరమున్నారని ఆయన చెప్పారు.

నాగార్జునసాగరు వద్దగల ఈ శిక్షణ కేంద్రం భారీయంత్ర పరికరాలకు సంబంధించిన శిక్షణ గరపుతుంది. ఈ కోర్సుపూర్తిచేసుకున్న 37 మందిఅభ్యర్థులలో కేరళ నివాసి ప్రథమశ్రేణి పొందాడు,

పులుసెనాగ్ దీవిలో నేరస్తుల తిరుగుబాటు

సెటిల్‌మెంట్ కమాండరుపథ

సింగపూరు, జులై 12

పులుసెనాగ్ దీవిలో శిక్ష అనుభవిస్తున్న నేరస్తులు 500 మంది సెటిల్‌మెంట్ కమాండరుపై తిరుగుబాటు చేసి చావగొట్టారు. ఇప్పుడు ఈ దీవిలో పరిస్థితుల అదుపుచేయ దాదాపు 600 మంది పోలీసులు వెళ్ళుతున్నారు.

ఎగుమతి వ్యాపారానికి ప్రోత్సాహం

పరపతి కార్పొరేషన్ ఏర్పాటుకు సిఫారసు

న్యూఢిల్లీ, జులై 12

ఎగుమతి వ్యాపార ఆర్థిక వ్యవహారాల పరిశీలిసేందుకు వాణిజ్య పరిశ్రమల మంత్రాంగం గతసంవత్సరము ఏర్పరచిన అధికారబృందం ఎగుమతి పరపతి మరియు గ్యారంటీ కార్పొరేషను ఏర్పరచుటకు సిఫారసు చేసింది. ఈ బృందానికి పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్ చైర్‌మెన్ కె. వి. మాధ్రాని నాయకత్వం వహించారు.

తూర్పు ఆఫ్రికా విశ్వవిద్యాలయం

నైరోబీ, జులై 12

తూర్పుఆఫ్రికా కొత్త విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవం కెన్యా-నైరోబీలో జూన్ 28న జరిగినది. ట్రాంగనీకా అధ్యక్షుడు నైరేరీ మొదటి చాన్సలర్‌గా పదవీస్వీకారం చేసినారు. రాయల్ కాలేజీలోని గ్లూపెస్టరు హాలులో ఈ ప్రారంభోత్సవం జరిగినది. ఉగాండాలోని మకరెరే కళాశాల టాంగనీకా దార్ ఎస్ సలామ్‌లోని యూనివర్శిటీకాలేజీకూడా ఈక్రొత్త విశ్వవిద్యాలయంతో అనుబంధమైనవి

ఈ విశ్వవిద్యాలయం కోసం ఇటీవల నిర్మించిన భవనాలకు డాక్టరు నైరేరీ ప్రారంభోత్సవముచేసి విద్యార్థులను కలుసుకున్నారు. టాంగనీకా విద్యార్థులు 109 మంది, ఉగాండా విద్యార్థులు 109 మంది, కెన్యావిద్యార్థులు 99 మంది ఉన్నారు ఈ కొత్త విశ్వవిద్యాలయంలో.

గిడ్డంగుల నిర్మాణానికి అమెరికా కాచే రూ.1.8కోట్లగ్రాంటు

న్యూఢిల్లీ, జులై 12

ఆహారధాన్యాలను నిలవచేసేందుకు దేశంలో వివిధ ప్రాంతాల్లో 90 గిడ్డంగులను నిర్మించేందుకు పి. ఎల్ 480 నిధులనుండి అమెరికాప్రభుత్వం భారత ప్రభుత్వానికి రూ. 1.8 కోట్ల గ్రాంటు యిచ్చింది. ఈ గోదాముల్లో మొత్తం 13 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిలవచేయవచ్చును. వీటి నిర్మాణానికయ్యే ఖర్చునంతనూ అమెరికా ప్రభుత్వమే భరిస్తుంది. నిరుకు, ఇదివరకే అమెరికా ప్రభుత్వం రూ. 10.3 కోట్ల గ్రాంటు యిచ్చింది.

50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిలవ చేసే దుకు వీలుగా గోదాముల సౌకర్యాన్ని పెంపొందించాలని తృతీయ పంచవర్ష ప్రణాళికలో లక్ష్యం నిర్దేశించ బడింది. ఆహార ధాన్యాలను నిలవచేసే సౌకర్యాలు కల్పించడ వల్ల ధరలను స్థిరీకరించ వీలౌతుంది. వాడకందార్లకు సంవత్సరం పొడుగునా ఆహార ధాన్యాలు దొరుకుతాయి. ధాన్యంనిలవచేసి అధికలాభాలు గుంజుకునేవారికి తావుండదు. ఊడ్పులకాలంలో ఆహార ధాన్యాల ధరలు పడిపోకుండానూ, యితర కాలాలలో వాటి ధరలు పెచ్చుపెరిగిపోకుండానూ చూడవీలౌతుంది. రైతులకునష్టంరాకుండా చూడవీలౌతుంది.

అమెరికాలో వ్యవసాయ రంగంలో దిగుబడి హెచ్చడానికి ఒక కారణము గిడ్డంగి సౌకర్యాలు పుష్కలముగా వుండడమే. భారత ప్రభుత్వం కూడా గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమానికి ప్రాముఖ్యమిస్తోంది.

పంజాబ్ ప్రతిపక్ష నాయకులప్రతినిధివర్గం

కలుసుకోవడానికి రాష్ట్రపతి సమ్మతి

న్యూఢిల్లీ, జులై 12

పార్టీ సంబంధాలతో నిమిత్తం లేకుండా ఎవరికైనా ఇంటర్వ్యూల ఇచ్చే సాంప్రదాయాన్ని అనుసరించి రేపు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పంజాబ్ ప్రతిపక్ష నాయకుల ప్రతినిధి వర్గాన్ని కలువడానికి అంగీకరించారని రాష్ట్రభవన్ వర్గాలు తెలుపుతున్నాయి.

రేపు పంజాబ్ ప్రతిపక్ష నాయకుల ప్రతినిధి వర్గాన్ని కలువ రాష్ట్రపతి సమ్మతించడంపై పత్రికలలోను బయట ఇవ్వబడుతున్న అధిక ప్రాధాన్యతను పురస్కరించుకొని ఈ వివరణ ఇవ్వబడింది.

రాష్ట్రపతి అందుకొనే ఏ విజ్ఞాపనైనా ప్రభుత్వ పరిశీలనకు పంపుతారు. మాస్టరు తారాసింగ్ మరియు ఇతర ప్రతిపక్షాల నాయకులు రాష్ట్రపతిని కలిసి పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ పై కొన్ని అవినీతి ఆరోపణల చేస్తూ ఒక మెమొరాండాన్ని అందచేయదలుస్తున్నారు.

ఆయుర్వేద విద్యా పరిరక్షణ

విజయవాడ, జులై 12

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ప్రొవిజనులు రిజిస్టర్డు వైద్య విద్యార్థుల పరీక్షలకు హాజరయిన వైద్యుల ఇటీవల సమావేశమునకు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షత వహించారు.

పరీక్షలకు హాజరయిన వైద్యవిద్యార్థులు తమకుగల సాధక బాధకములు వెల్లడించిన తరువాత శ్రీ కవిరాజ మోహన్ "భారతదేశంలో రాష్ట్ర ఆయుర్వేదబోర్డుఇట్టిఘనకృషి ప్రారంభించలేదని ఆంధ్రలోనే యిట్టి పటిష్ఠమైన కార్యక్రమము ప్రారంభమై 18 మాసములలో దాదాపు వేయిమందికి పైగా పరీక్షలలో కృతార్థులైనారని, యింకా మిగిలియున్న నాల్గువేలమంది రిజిస్టరు పొందిన వైద్యులు పరీక్షలలో పాల్గొనవలసి యున్నదని-పరీక్షా నిర్వహణలో బోర్డు అధ్యక్షులు డాక్టరు సూర్యనారాయణరావు మంచి సమర్థత చూపగలుగుతున్నారని విజ్ఞానాభివృద్ధికయి, పాఠ్యగ్రంథములు నోట్సు ప్రకటింపబడి యున్నవని చెప్పారు.

దూద్ బావులిలో ఆషాఢపూజ

ఈ సంవత్సరము 18 జులై రోజు అమ్మవారి దేవాలయము బేరూన్ దూద్ బావులి మహావీర్‌నగర్ (మహరాజ్‌గంజ్) నందు ఆషాఢ పూజ (బోనాలు) మహోత్సవము జరుగును. "ఈ సందర్భమున నాటి సాయంత్రం 5 గంటలకు బేరూన్ ఫత్తేదర్వాజనుండి ఒక ఊరేగింపు కామాటిపుర, ఉందాబజారులనుండి అమ్మవారి దేవాలయంనకుచేరును. దీనికి మంత్రిణి శ్రీమతి టి. యన్. సదాలక్ష్మిగారు గజారూఢులయి" నేతృత్వం వహిస్తారు.

మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షతన పిమ్మట బహిరంగ సభ జరుగును.

గుంటూరులో "విజయపథంలో" ప్రదర్శనం

హైదరాబాదు, జులై 12

రేడియో, సమాచార మంత్రిత్వ శాఖ తాలూకు క్షేత్ర ప్రదర్శన కార్యాలయం హైదరాబాదు గుంటూరులో ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో ఈనెల 22 నుంచి 29 వరకు 7 రోజులపాటు ఒక ప్రదర్శనాన్ని యేర్పాటు చేస్తుంది. ఈ ప్రదర్శనము ప్రణాళికలక్రింద నిర్వహించబడుతున్న రక్షణకృషి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించివుంటుంది. 28-7-63 ఆదివారం ఈ ప్రదర్శనం మూయబడుతుంది. ప్రతిరోజు సాయంత్రము 4 గంటలనుంచి 8 గంటల వరకు ఈ ప్రదర్శనం తెరుపబడుతుంది

ప్రస్తుత ఉధృత పరిస్థితిలో ప్రణాళికల ద్వారా ఆర్థిక పరిస్థితిని పటిష్ఠం చేయటంలోను, చైనా దురాక్రమణను ప్రతిఘటించటంలోను ప్రజలు నిర్వహించవలసినపాత్ర, దేశంచేస్తున్న కృషిని వివరించే చార్టులు, నమూనా, ఫొటోగ్రాఫులు మొదలయినవి ఈప్రదర్శనలో ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనను ఉచితంగా దర్శించవచ్చును. ప్రతిరోజు సాయంలో ప్రదర్శనా ప్రాంగణంలో సినిమా ప్రదర్శనలు వుంటాయి.

భారతరక్షణనిబంధనలు రాజ్యాంగబద్ధము?

అన్న అంశంపై సుప్రీంకోర్టు అభిప్రాయసేకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 12

భారత రక్షణచట్టం మరియుదానిననుసరించి చేయబడిన నిబంధనలు రాజ్యాంగబద్ధమైన లేదా కావాలన్న అంశంపై భారతప్రభుత్వం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని గ్రహించుటకు భారత ప్రభుత్వం నిర్ణయించింది.

భారత రాజ్యాంగపు 14 మరియు 22వ ప్రకరణల అనుసరించి, భారత రక్షణ చట్టం మరియు దానినిబంధనలు చెల్లవని అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నిన్న ఇచ్చినతీర్పుదృష్ట్యా కేంద్రప్రభుత్వం ముందు పరిణామాల గూర్చి ఆపింది.

నేడు ఈ అంశంపై హోంమంత్రి లాల్ బహద్దూర్‌శాస్త్రి న్యాయమంత్రి ఎ.కె. సేన్ ప్రధాని నెహ్రూతో 45 నిముషాలసేపు సంప్రదించారు.

భారత రక్షణ చట్ట నిబంధనలపై రెండు మూడుహైకోర్టులు భిన్నమైన తీర్పులఇచ్చినవి. అందువల్ల సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరుటకు నిర్ణయింపబడినది.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన పనికి నిర్ణీత ఫారములో టెండర్లు 6-8-1963 మధ్యాహ్నం 13-00 గం. వరకు అందజేయవలెను.

పనియొక్క అచనా ఖరీదు	ధరావతు పైకం
	రు.
కాజీపేట-గుడ్స్‌యార్డు జాగుచేయుట (క్వార్ట్ల విస్తరణ మరియు నిర్మాణం) 1,80,000/-	4,500/-

పని ప్రారంభించుటకు ఆర్డర్లు పొందిన తేదీనుండి 6 మాసములలోపు పనిపూర్తి చేయవలెను. తదితర వివరము, టెండర్ ఫారాము రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి పొందవచ్చును

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి, కార్యాలయం

తేది. 12 జులై 1963

కార్పొరేషన్ స్థాయిసంఘ సభ్యులు అగ్గురు వ్రాతమూలకంగా కోరిన ప్రకారం హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం శుక్రవారం 19 జులై 1963 పగలు 3 గం॥ లకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో ఈ దిగువ అంశాన్ని పరిశీలించుట జరుగుతుంది -

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క మున్సిపల్ నియోజక వర్గాల వారీగా పనుల నిర్వహణకై కార్పొరేషన్ నిధులఖర్చు చేయడం అక్రమమని జారీచేయబడిన సంబాయి నోటీసు పరిశీలన.

(హార్ వర్షిప్ మేయర్ అనుమతితో)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము హైవేస్ శాఖ

చిట్ టెండర్ నోటీస్

ఈ దిగువ పేర్కొన్న పనులకై రిజిష్టరైన పబ్లిక్ వర్క్స్‌శాఖ కాంట్రాక్టరుల నుండి మరియు సంస్థలనుండి సీలుచేయబడిన టెండర్లను పిలువబడుచున్నవి. టెండర్లను 9-8-1963 తేది సాయం త్రం 3-30 గంటల వరకు స్వీకరింపబడును. మరియు దిగువ పంతకము చేసిన వారికి అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తము	కంట్రాక్టు స్వభావము	ధరావతు మొత్తము	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండర్ పత్రముల ఖరీదు
		రు.		రు.		
1.	పెద్దమల్ నుండి కోటిపల్లి వరకు మెటలింగ్ వేయుట 8 మై. 1 ఫ. (O. D. R)	1.49 లక్షలు	K-2	3,725/-	9 నెలలు	రు. 12-24
2.	కోటిపల్లి నుండి ధామర్ వరకు మెటలింగ్ వేయుట 5 మై. 5 ఫ. (O. D. R)	1.20 లక్షలు	—డిటో—	3,000/-	9 నెలలు	రు. 11-22
3.	ధారూర్ నుండి వికారాబాద్ వరకు మెటలింగ్ వేయుట 6 1/2 మై. (M. D. R)	1.38 లక్షలు	—డిటో—	3,450/-	9 నెలలు	రు. 12-24
4.	అగనూరు నుండి జహీరాబాదు వరకు మెటలింగ్ వేయుట. 10 మైళ్లు (O. D. R)	2.42 లక్షలు	—డిటో—	6,050/-	9 నెలలు	రు. 15-30
5.	వర్గిరోడ్ నుండి కుల్కచర్ల వరకు మెటలింగ్ వేయుట 10 మైళ్లు (M. D. R)	1.94 లక్షలు	—డిటో—	4,850/-	9 నెలలు	రు. 14-28
6.	ముధేర్ నుండి మాసుపల్లి వరకు (via ఫాట్లార్) మెటలింగ్ వేయుట 9 మై. (O. D. R)	1.92 లక్షలు	—డిటో—	4,800/-	9 నెలలు	రు. 14-28
7.	కోటిపల్లి నుండి మురగపల్లి (via రాపూర్) మెటలింగ్ వేయుట 12 మైళ్లు 5 ఫ. (O. D.)	2.42 లక్షలు	—డిటో—	6,050/-	9 నెలలు	రు. 15-30
8.	శంకర్‌పల్లి గ్రామమునుండి మూసివరకు రోడ్ నిర్మించుట మరియు మెటలింగ్ వేయుట.	1.00 లక్ష	—డిటో—	2,500/-	9 నెలలు	రు. 10-20

1. టెండర్ పత్రములు, షెడ్యూలు మొదలగు పత్రములు 1-8-1963 తేది నుండి దిగువ సంతకము చేసినవారి కార్యాలయములో అమ్మబడును.
2. టెండర్ పత్రముల కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు 29-7-1963 ఆఖరు తేది. దరఖాస్తులు 29-7-1963 తేది తర్వాత సాధారణముగా చెల్లనేరవు.

సం. యం. శేషుమాధవరావు
సూపరింటెండింగ్ ఇంజనీయరు ప. వ. శాఖ
హెడ్‌క్వార్టర్ సర్కిల్, హైదరాబాద్ (ఆం-ప.)

Edited Printed and published by N. Narothma Reddy M. A. for the Golkonda publication Ltd. at Golkonda printing paces Hyderabad A. P.